TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 99 ISSUE NO : 99 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | ఆదివారం, సెప్టెంబర్ 14 2025 Sunday,September,14,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

### హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు

## నోటీసులు పంపిస్తాం



**హైదరాబాద్:** మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన (శనివారం) మీడియాతో మాట్లాడారు..కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్ ,హరీష్ రావు మోదీ దగ్గర మొకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహార మని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు.

# మణిపూర్ ప్రజలకు నేనున్నా

## శాంతితో అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ

**మణిపూర్:** మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మణిపూర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపూర్‌లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "మణిపూర్ ప్రజలారా మీ వెంట నేనున్నా. మీ వెంట భారత ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇక్కడి ప్రజల మేలు కోసం కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోంది"– ప్రధాని మోదీరాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 నుంచి మణిపూర్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపుర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన చురాచంద్‌పూర్‌కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడాని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ



పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు.కొద్దిసేపటి క్రితం ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపుర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ అంతకుముందు చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి.మోదీ కు చేరుకున్నారు. ఐజ్వాల్–దిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభిం చారు. రోడ్ల విస్తరణ పనులు సహా ఏకలవ్య స్కూళ్లను మోదీ ప్రారంభించారు. రైల్వేలైన్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పు లు తెస్తుందని ఈ సందర్భంగా మోదీ తెలిపారు. విద్యా, సాంస్కృ తిక, ఆర్థిక సంబంధాల బలోపేతం, ఉద్యోగాల కల్పన, పర్యాటక వృద్ధికి దోహదపడు తుందని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయా ల వల్ల ఈశాన్య రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని, కానీ బీజేపీ వల్ల రాష్ట్రాలు దేశ అభివృద్ధి ఇంజిన్‌లుగా మారాయని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపు

**హైదరాబాద్:**2011లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన అత్యంత శక్తివంతమైన ప్రజా ఉద్యమాల్లో జరిగిన సకల జనుల సమ్మె ఒకటి. ఆగస్టు 2011లో ప్రారంభమైన ఈ సమ్మె రెండు నెలలపాటు కొనసాగింది. విద్యుత్, నీటి సరఫరా, రవాణా, విద్య, కోయిల, ప్రభుత్వ కార్యాలయాలు ఒక్క రంగమూ మిగల్లేదు. ప్రతి రంగానికీ చెందిన ఉద్యోగులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు ఏకతాటిపైకి వచ్చి సమ్మెలో పాల్గొన్నారు. హైదరాబాద్ సహా మొత్తం తెలంగాణ ప్రాంతం దాదాపు నిలిచిపోయింది. కోయిల బెల్ట్‌లో ఉత్పత్తి ఆగిపోవడంతో విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతింది. బస్సులు రోడ్లపై కనిపించకపోవడ ంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అయితే ఈ ఇబ్బందులన్నీ భరించి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు తమ ఐక్యతను చాటుకున్నారు. కేటీఆర్ ట్వీట్తెలంగాణ ఉద్యమం లో భాగంగా చేపట్టిన సకల జనుల సమ్మె స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిందని కేటీఆర్ ట్వీట్ చేశారు.




సమాజంలోని ప్రతి వర్గం సమ్మెలో చేరడంతో దీన్ని "సకల జనుల సమ్మె" అని పిలిచారు. ఈ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర సాధనకు పెద్ద ఊత మిచ్చి, 2014లో ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావానికి మార్గం సుగమం చేసింది. 14 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈరోజు, ఆ సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు గుర్తుచేసుకుంటూ "మనం చేసిన త్యాగాలు, కష్టాలు వృథా కాలేదు" అని గర్వప డుతున్నారు."తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకా ంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోద్ధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది.సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వా ములయ్యి, జెర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలుని నదించారు. బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవా దాలు. తెలంగాణ" అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

### వాతావరణశాఖ హెచ్చరిక

తెలంగాణలో వర్షాలు మరో నాలుగు రోజులు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమవారం ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వైసీపీ అడ్డుపడుతోంది

**విజయనగరం:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, కేంద్రమంత్రిగా తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 86 శాతం ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్‌లు పనులు పూర్తయినట్లు చెప్పారు. టెర్మినల్, ఏటీసీ, బిల్డింగ్స్, కనెక్టింగ్ రోడ్లు పనులు పూర్తి కావడానికి దగ్గర పడ్డాయని స్పష్టం చేశారు. 2026వ సంవత్సరం జూన్‌లో భోగాపురం ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం ఏడు ప్రధాన రహదారులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. 2026 ఏప్రిల్‌లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ అలైన్మెంట్ మార్చారని



ఆరోపించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ విషం కక్కుతోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వైసీపీ నేతలు పెట్టుబడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుం టున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే.. వైసీపీ అడుగడుగునా అడ్డుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడల్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడిదారులపై, కూటమి నేతలపై వైసీపీ రౌడీయిజం చేస్తుందని రామ్మోహన్ నాయకుడు ధ్వజమెత్తారు.

### మంత్రులు మరింత సమర్థవంతంగా

## పనిచేయాలి



**అమరావతి:** మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. శనివారం మంత్రులతో సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నామని తెలిపారు. ఇక మనం వేగం పెంచాల్సిన సమయం ఆసన్నమైందని ధీమా వ్యక్తం చేశారు. అందుకే కొత్త టీమ్‌లను ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీలు, కలెక్టర్లతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను వివరించినట్లు వెల్లడించారు.కొన్ని జిల్లాల్లో పెరుగుతోంది, మరికొన్ని జిల్లాల్లో తగ్గుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ హెచ్చుతగ్గులను కూడా మనం సరిచేయాలని తెలిపారు. శాఖల కార్యదర్శులు, మంత్రులు కలిసి పనిచేయాలని సూచించారు. అమరావతిలో కట్టిన భవనంలోని పై అంతస్తులో.. మానవ వనరుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తామని చెప్పారుఅధికారులకు ఎప్పటికప్పుడు కొత్త విషయాలపై అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు, ఇన్‌చార్జ్ మంత్రుల ఆధ్వర్యంలో 7 గ్రూపులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు ఏం చేశాం, భవిష్యత్‌లో ఏం చేయబోతున్నామనేది.. కలెక్టర్ల భేటీలో అందరూ సంక్షిప్తంగా చెప్పాలన్నారు. సుదీర్ఘమైన ప్రెజెంటేషన్లు అవసరం లేదని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు..

## ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారినవ్

**హైదరాబాద్:**ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారావని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? లేదా నీ సొంత అభివృద్ధి కోసమా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫాంతో పోటీచేసి గెలిచాక పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా.. అధికార పార్టీకి పెద్ద ఎత్తున పలువురు నాయకులు గుడ్‌బై చెప్పి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గద్వాలలో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. నేను కాంగ్రెస్‌లో ఎందుకు చేరతానని కృష్ణమోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో గద్వాల ప్రచారానికి వచ్చినప్పుడు, వైఎస్ఆర్ చౌరస్తాలో మీటింగ్ పెట్టానని తెలిపారు. ఆ సమయంలో కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అవసరమైతే రైలు కింద తలపెట్టి చచ్చిపోతా కానీ కాంగ్రెస్‌లో చేరనని అన్నాడని గుర్తుచేశారు. మరి ఇవాళ ఎవరి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లావని కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? నీ సొంత అభివృద్ధి కోసమా? ఎందుకు పార్టీ మారవని



నిలదీశారు. ఈ 22 నెలల్లో గద్వాలలో ఏం అభివృద్ధి జరిగిందని అడిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గద్వాలకు కొత్తగా ఒక్క రూపాయి అయినా మంజూరయ్యిందా అని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు అని చెప్పి అరచేతిలో స్వర్గం చూపించారని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నెన్నో మాటలు చెప్పారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతుబంధు 10 వేలు ఇస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 15 వేలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. మరి 15 వేలు వస్తున్నాయా అని ప్రజలను ప్రశ్నించారు. రైతుబంధు 15 వేలు వస్తుందని కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారాడా అని మండిపడ్డారు.

## ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది

**హైదరాబాద్:**మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని పిల్లల భద్రత, మహిళల రక్షణే తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళా భద్రతపై కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు మేధావులతో ఒక సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లల్లో పోషకాహారం పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్త ంగా పోషణ మాసం నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' వంటి అంశాలపై అవగాహన కల్పిం చాలని.. డ్రగ్స్ నియంత్రణకు స్పెషల్ వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.పిల్లల ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని.. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సీఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మాసూమ్ సమ్మిట్' 10వ వార్షికోత్సవానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. పిల్లలు మన భవిష్యత్తు అని.. వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ అని మంత్రి తెలిపారు. ఈ నెల 22వ తేదీన మహిళా భద్రతపై మేధావులు, ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర



ప్రభుత్వం ఒక సదస్సును నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. వారు ఇచ్చిన అభిప్రాయాల ఆధారంగా కొత్త మహిళా భద్రతా పాలసీని తీసుకురానున్నట్లు ప్రకటించారు. పిల్లల రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ అని తెలిపారు. పసితనంలో ఉన్నపుడు వారి మనసుల్లో నాటుకుపోయే భావనలే వారి జీవితాన్ని నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. ఒక చిన్నారి గాయపడితే ఆ గాయం వారిని జీవితాంతం వెంటాడుతుందని వెల్లడించారు. అందుకే పిల్లలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ధైర్యంగా జీవించే వాతావరణం కల్పించడం సమాజం బాధ్యత అని తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం లో ఫోటో ట్రేడ్ ఎక్స్పో 2025 పోస్టర్ల ఆవిష్కరణ



**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్13:**రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ హైదరాబాద్ ఎక్స్పో - 2025 పోస్టర్లను శుక్రవారం జిల్లా అధ్యక్షులు శివలింగంగౌడ్ ,మండల అధ్యక్షులు రవితేజ, ప్రధాన కార్యదర్శి ఎంజాల రాజు ,కోశాధికారి విజయ్ కుమార్ ,మరియు కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ నెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్లో జరగనున్న ఈ ఎక్స్పోలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలో తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివలింగంగౌడ్ మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్లు ప్రస్తుతం నడుస్తున్న ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అందిపుచ్చుకొని కస్టమర్లను సంతృప్తి పరచాలన్నారు. ఇలాంటి ఫోటో ఎక్స్పోలు వృత్తి అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యవర్గ సభ్యులు ఫరూఖ్ నగర్ మండల ఉపాధ్యక్షుడు జహీర్ శివకుమార్ చారి మహిపాల్ అనీల్ నరేందర్ భాస్కర్ గౌడ్ ,జగదీశ్వర్ శ్రీశైలం లింగం,ఆంజనేయులు చారి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 50,000 వేల జరిమానా మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు

**దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు పాత్రికేయులను బెదిరించిన తిట్టిన లేదా కొట్టిన50, వేల జరిమానా మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది**



**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి:**ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు

# జాటోతు హనుమ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో.డక్న తండలో జాటోతు హనుమ నాయక్ మాతృమూర్తి జాటోత్ రక్మ ప్రార్థన దేహాన్ని సందర్శించి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన.మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట గుగులోతు వెంకన్న పానుగోతు వెంకన్న, వెంకన్న,కిషన్ నాయక్,దిగజర్ల శ్రీనివాస్, రెడ్యా,లతీఫ్, పరశురాములు, బయ్య బిక్షం,భద్రం, బద్రయ్య, హతిరామ్, హుసేన్,కేలోత్ వస్రం, బొడ వీరన్న, రామ్ దాస్, డిష్ వెంకన్న, శ్రీను, శ్రీను,గణేష్, తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నమస్తే భారత్ సెప్టెంబర్ 13 తలకొండ పల్లి** :రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రదాన గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య 3 రోజుల క్రితం మృతి చెందారు. తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ & తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లిమాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం చెన్నయ్య,మాజీ అధ్యక్షులు నిదురం యాదయ్య,కటికెల శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,వనం నరసింహ,నిదురం యాదయ్య,అజయ్,ఆవుల బాల కిష్టయ్య,నరేందర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

# మేడారం రెండో పంట నష్టపరిహారం రాకపోవడంకు కారణం గత ప్రభుత్వం మరియు అప్పటి ప్రజాప్రతినిధులు

**తెలంగాణ రాష్ట్ర రైతు జేఏసీ కో కన్వినర్ చర్ప శివకుమార్ ఆరోపణ**



**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి:**మేడారం రైతులకు రెండో పంట నష్ట పరిహారం రాక పోవడంకు ప్రధాన కారణం గత బిఆర్ స్ ప్రభుత్వం మరియు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కారణం అని తెలంగాణ రైతు జేఏసీ కో కన్వినర్ చర్ప శివకుమార్ ఆరోపించారు గతంలో తెలంగాణ వచ్చాక ఇక్కడ నుండి చందులాల్ మంత్రి గా ఏం చేశారు సీఎం గా అప్పుడు కెసిఆర్ లు పంట నష్టపరిహారం రాకుండా చేశారు అని గతంలో సర్పంచ్ గా పని చేసిన గడ్డం సంధ్య రాణి, చీడెం బాబురావు, గొంది శ్రీధర్, సిద్దబోయిన సమ్మక్క శివరాజు, అరుణ లు ఎంపీటీసీ సొలం వెంకన్నలు కూడా కారణం అని, పీఎం మోడీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లు కూడా నష్ట పరిహారం రాకపోవడంకు ప్రధాన కారణం అని చర్ప శివ కుమార్ ఆరోపించారు

# జి డి సి షాద్ నగర్ లో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్13:**ప్రభుత్వం డిగ్రీ కళాశాల షాద్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మరియు కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం డిగ్రీ కోర్సులలో మిగిలిపోయి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కమల మరియు దోస్త్ కన్వీనర్ పి. శ్రీనివాసులు తెలిపారు. కళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ,బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ ఎం.పీ. సీఎస్. బి.ఏ. ఇ.పి.పి, బి. ఏ. హెచ్.ఇ.పి.బి. ఎస్. సి.బి.జెడ్.సి, బి.ఎస్.సి బి. జెడ్. సిఎస్., బి.ఎస్. సి. బి.జెడ్.ఎస్ కోర్సులు ఉన్నాయి. స్పాట్ అడ్మిషన్ ప్రక్రియను రెండు విడతలలో నిర్వహించబడును. మొదటి విడత లో కేవలం లోకల్ విద్యార్థులకు మాత్రమే స్పాట్




అడ్మిషన్లు ఇవ్వబడును. అడ్మిషన్ పొందగోరిన విద్యార్థులు తమ ధృవీకరణ పత్రాలైన ఎస్ ఎస్ సి మెమో, ఇంటర్మీడియట్ టి. సి, మెమో, కుల ధృవీకరణ పత్రం, బోనాఫైడ్, ఆధార్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో తేదీ 15. 9. 2025 నుండి 16. 9. 2025 వరకు అప్లికేషన్స్ సమర్పించాలి. తేదీ 17. 9. 2025 న ఎంపికైన విద్యార్థుల లిస్ట్ ప్రకటించబడును. మొదటి విడతలో మిగిలిన సీట్లకు రెండవ విడత లో తేదీ 18. 9. 2025 నుండి 19. 9. 2025 వరకు లోకల్ మరియు నాన్ లోకల్ విద్యార్థుల నుండి అప్లికేషన్లు స్వీకరించి 20. 9 2025 నాడు అర్హత గల విద్యార్థులకు సీటు ఇవ్వబడును. ఈ ప్రక్రియ మొత్తం ప్రభుత్వ రిజర్వేషన్ నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలలోనే సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

# గిరిజన సాంక్షేమ శాఖ ఆశ్రమ హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కార కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**నెలవారీగా వేతనం కార్మికులకు ఔట్సోర్సింగ్ ఇవ్వాలి**
**ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి**

**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి:**తేదీ, 13/09/2025 శనివారం ఉదయం మేడారం ఆశ్రమ ఉన్నంత పాఠశాల దగ్గర నిరసన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ తెలంగాణ ముఖ్య మంత్రి మరియు తెలంగాణ గిరిజన సంక్షేమ కార్యదర్శి ప్రాజెక్టు అధికారుల అందరికీ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఐటీడీఏలో పనిచేస్తున్న రోజువారి వేతనం మరియు అవుట్సోర్సింగ్ కార్మికుల ఈరోజు నిర్వాదిక సమ్మెకు దిగారు ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను వేతన పరిస్థితులు సంవత్సరాలుగా ధననీయంగా ఉన్నాయి అనేక ఉద్యమాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం పదేపదే భరోసాలు ఇచ్చినప్పటికీ ఖచ్చితమైన చర్యలు ఏవి తీసుకోలేదు వారికి ముందుస్తూ విశ్వాసంతో విధుల్లో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు పరిష్కారం లేక మళ్ళీ సమ్మెకు సమ్మె చేస్తున్నారు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మె అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలో మరియు వసతి గృహాలలో తీవ్ర సంక్షోభం సృష్టిస్తుంది ప్రతిరోజు వందలాది మంది విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు ఎవరు ఆహారం వండుతున్నారు మరియు వండిస్తున్నారు సక్రమంగా పనిచేసే కార్మికులకు చాలా తక్కువ జీతాలు ఇస్తున్నారు మరియు దాదాపు అసాధ్యం గతంలో



కార్మికులు సరిపడా ఉన్నప్పుడు కూడా ఆహారం విష బాధ కేసులు జరిగాయి మరియు వెంటనే కార్మికులకు వార్డెన్స్ ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు సస్పెండ్ చేయబడ్డారని మేము గుర్తు చేస్తున్నాము ఇప్పుడు కార్మికులే లేనప్పుడు పిల్లల సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని ఎలా నిర్ధారిస్తారు ఆశిస్తున్నారు ఉపాధ్యాయులు బోధించడానికి నియమిస్తారు వంట చేయడానికి కాదు ఉపాధ్యాయులు వంట చేయవలసి దిగా మరియు ఉపాధ్యాయుల భోజనం వండడానికి మరియు వండించడానికి బలవంతం చేసే తగు చర్యలు ఉంటుంది మరియు ఏదైనా జరుగుతే ఆహారం విషయం ప్రమాదం మొదలైన ప్రభుత్వ పూర్తిగా బాధిత వహించారు పరిపాలన



వైఫల్యం ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు లేదా వార్డెన్ బలి పశువులుగా మేము అంగీకరిస్తున్నాము అందుకే మేము ఈ కింది వాటిని డిమాండ్ చేస్తున్నాం డిమాండ్ 2012 జీవో అనుసరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారందరిని పర్మినెంట్ చేయాలి, కొత్త మెనూ తిరిగిన పని భారానికి అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలి మరణించిన కార్మిక కుటుంబ సభ్యులను డైలివేజీ వర్కర్లు నియమించాలి విద్యార్థులతో పాటు మరియు రెండు జతల యూనిఫామ్ ఐడికార్డ్స్ ఇవ్వాలి పది లక్షల ప్రమాద భీమా కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి మట్టి ఖర్చుల 50000 రూపాయలు వేతనంతో కూడిన వారంతపు సెలవులు అమలు చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిద్ధబోయిన స్వామి, మాజీ సర్పంచ్ చీడం బాబురావు నరేష్ ఈశ్వరి, సారక్క యాదగిరి సమ్మక్క, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# తాడ్వాయి మండల కన్నెపల్లి గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి

**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు**

**ములుగు జిల్లానమస్తే భారత్ప్రతినిధి:**గత పది సంవత్సరాల కాలంలో మేడారం జాతరకు బి.ఆర్.ఎస్.పార్టీ పంటలకు ఎంత నష్ట పరిహారం చెల్లించిందో చెప్పాలి గత ఐదేండ్లు అధికార పార్టీలో ఉండి ములుగు జిల్లాలో అత్యున్నత హోదాలో ఉండి మేడారం పరిసర ప్రాంతాల పంటలకు యాసంగి పంటకు ఎంత నష్టపరిహారం చెల్లించారో చెప్పాలి వన దేవతల విషయంలో రాజకీయం చేయడం దారుణం కొత్త బిచ్చగాళ్లు పొద్దెరగరు అన్నట్లు మేడారం పరిసర ప్రాంతాల ప్రజలను కావాలని రెచ్చగొడుతూ వనదేవతల మీద రాజకీయాలు చేస్తున్నారు ఏనాడు కూడా మేడారం జాతర జరుగుతున్న సమయంలో యాసంగి పంటకు నష్ట పరిహారం చెల్లించింది లేదు కావాలని కొందరు వారి రాజకీయ లబ్ధి కోసం మిమ్మల్ని వాడుకుంటున్నారని వాపోయారు మీ యొక్క సమస్యలు ఏవైనా ఉంటే మన మంత్రి సీతక్కకు చెప్పండి సీతక్క ఖచ్చితంగా మీ సమస్యలను పరిష్కరిస్తుంది నిన్న కాక మొన్న వచ్చిన నాయకులని నమ్మి మోసపోకండ కొందరు నాయకులు ఎక్కడి నుండో ఇక్కడికి వచ్చి కావాలని వారి రాజకీయ ఎదుగుదల కోసం మిమ్మల్ని వాడు కుంటున్నారు గత ప్రభుత్వంలో బి.ఆర్.ఎస్.పార్టీ వాళ్ళు ఏం చేశారో నిలదీయండి మేడారం జాతర శాశ్వత నిర్మాణ పనులు చేపట్టి మేడారం జాతర ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా ప్రణాళిక చేస్తుంది సీతక్క ఏ సమస్య అయినా సీతక్క దృష్టికి తీసుకెళ్దాం, ఖచ్చితంగా మన సమస్యను పరిష్కరిస్తుంది తేది: 13.09.2025 శనివారం ఉదయం తాడ్వాయి మండలము కన్నెపల్లి గ్రామంలోని గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి విచ్చేసి రాజకీయ లబ్ధి



కోసం కొందరు కావాలని మిమ్మల్ని రెచ్చగొడుతున్నారని, మన వనదేవతల జాతరను విమర్శిస్తూ దేవతల విషయంలో కూడా రాజకీయం చేస్తున్న స్వార్థ పరుల మాటలు నమ్మకండి, మనం దరికీ అండగా మంత్రి సీతక్క ఉన్నారు, ఏ సమస్య అయినా ఖచ్చితంగా పరిష్కరిస్తారు అని అన్నారు ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ వన దేవతల పైన కూడా రాజకీయం చేస్తున్న బి.ఆర్.ఎస్.నేతలను తరిమికొట్టండి, అసలు వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మేడారం జాతర సమయంలో యాసంగి పంట నష్టపోతున్న రైతులకు ఎంత నష్ట పరిహారం కల్పించారని ప్రశ్నించండి అని అన్నారు కావాలని వారి రాజకీయ లబ్ధి కోసం కన్నెపల్లి గ్రామస్థులను రెచ్చగొడుతూ పోరాట వీర వనితలు జాతరను నాశనం చేయాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలు నమ్మి మోసపోకండి అని గ్రామస్థులకు హితవు పలికారు మన మంత్రి సీతక్క అందరికి అర్ధ మైంది అని, ఎవ్వరు అయిన మా సమస్య ఉంది అక్క అని వెళ్తే వెంటనే పరిష్కరించే గొప్ప మనసున్న మనిషి అని, మన గ్రామంలో ఉన్న సమస్యలు ఏవైనా సీతక్క దృష్టికి తీసుకెళ్ళండి అని, లేకపోతే నన్ను చెప్పమని చెప్పిన చెప్తా అని, ఖచ్చితంగా మన సమస్యలను పరిష్కరిస్తుంది అనే నమ్మకం ఉంది అని, అంతేకాని నిన్న కాక మొన్న వచ్చిన నీచ, శవ రాజకీయాలు చేసే నాయకులను నమ్మి



మోసపోకండి అని అన్నారు. ప్రపంచంలోనే కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతరను ఈ సారి సీతక్క నిర్వహిస్తారని, మేడారం జాతర సందర్భంగా శాశ్వత పనులను నిర్వహించి, మేడారం జాతర ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెపుతారని, సమ్మక్క సారలమ్మ దేవతల వీరత్వం ప్రపంచంలో ప్రతి ఒకరికి తెలిసేలా జాతర ఏర్పాలు నిర్వహిస్తుంది సీతక్క అన్నారు. కావాలని దేవతల విషయంలో కూడా కుటిల రాజకీయాలు చేస్తున్న వారిని ఆ దేవతలే చూసుకుంటారు అని అన్నారు. ఇకనైనా ప్రతి పక్ష నేతలు అభివృద్ధిని ఆహ్వానించండి కానీ ఆపాలని చూడవద్దని అన్నారు. గత పదేండ్ల పాలనలో బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు చేయని పనులను కూడా సీతక్క పూర్తి చేస్తూ ములుగు జిల్లాను ముందంజలో నిలిపిన ఘనత మంత్రి సీతక్కది అని అన్నారు. ఇకనైనా శవ రాజకీయాలు, వన దేవతల పైన నీచ రాజకీయాలు చేయడం మానేసి, మన వీరవనితలను మనసారా స్మరించు కుందాం అని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వనదేవతలను కోరుకుందాం అని అన్నారు కన్నెపల్లి గ్రామస్తులు అందరు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు

# పాలతో అన్నం తయారు చేసి తినవచ్చా..? ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎవరు తినకూడదు..?

భారతీయులు అనేక రకాల వంటకాలను వివిధ రకాల పేర్లతో పిలుస్తుంటారు. ఒకే వంటకాన్ని కొందరు ఒక పేరుతో పిలిస్తే మరికొందరు ఇంకో పేరుతో పిలుస్తారు. వాటిని వండే విధానం కూడా దాదాపుగా ఒకేలా ఉంటుంది. ఉదాహరణకు వస్తే బిర్యానీని అన్ని రాష్ట్రాల వారు వండుతారు. కానీ ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ బిర్యానీ చాలా పేరుగాంచింది. అయితే తెలుగు రాష్ట్రాల ప్రజలు వండుకునే వంటకం కూడా ఒకటి ఉంది. అదే పాలన్నం. దీన్నే క్షీరాన్నం లేదా పాలబువ్వ అని కూడా పిలుస్తారు. కొందరు అన్నంలో పాలను కలిపి కాస్త చక్కెర వేసి కలిపి తింటారు. కొందరు దీన్ని పోపు వేసి తింటారు. ఇంకొందరు డ్రై ఫ్రూట్స్ వంటివి కలిపి తింటారు. అయితే ఎలా తిన్నా ఈ అన్నంతో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.అనేక పోషకాలు..పాలన్నంను కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా భారతీయులు, పలు ఇతర దేశాలకు చెందిన వారు కూడా తింటుంటారు. కాకపోతే వండే విధానం వేరుగా ఉంటుంది. పాలన్నంలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పాలన్నంలో కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. నీరసం, అలసట ఉన్నవారు, జ్వరం నుంచి కోలుకుంటున్న వారు పాలన్నంను తింటే చురుగ్గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. అన్నంలో క్యాల్షియం, విటమిన్ డి, విటమిన్ బి12, ప్రోటీన్లు తదితర పోషకాలు అధికంగా ఉంటాయి. సాధారణ అన్నంలో పోషకాలు స్వల్పంగా ఉంటాయి. కానీ పాలతో కలిపి అన్నాన్ని తింటే అనేక పోషకాలను పొందవచ్చు. ముఖ్యంగా అనేక బి విటమిన్లు లభిస్తాయి. ఈ అన్నాన్ని తింటే ఐరన్, ఫైబర్ వంటి పోషకాలను కూడా పొందవచ్చు.ఎముకల దృఢత్వానికి..పాలన్నాన్ని తింటే తేలిగ్గా జీర్ణమవుతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారు పథ్యం చేస్తుంటే ఈ అన్నాన్ని తింటే మేలు జరుగుతుంది. ఆ సమస్యల నుంచి త్వరగా కోలుకుంటారు. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ అన్నంలో క్యాల్షియం, విటమిన్ డి అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్యంలో ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. పాలన్నాన్ని రాత్రి పూట తింటే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.ఎవరు తినకూడదు..? పాలన్నాన్ని సాధారణంగా ఎవరైనా తినవచ్చు. కానీ పాలు అంటే అలర్జీ ఉన్నవారు, పాలు సరిగ్గా జీర్ణం కాని వారు అలా అన్నాన్ని తినకపోవడమే మంచిది. డయాబెటిస్ ఉన్నవారు పాలన్నాన్ని తింటే అందులో చక్కెర కలపకూడదు. లేదా బ్రౌన్ రైస్తో తినాలి. అధికంగా బరువు ఉన్నవారు కొవ్వు తీసిన పాలతో పాలన్నాన్ని తయారు చేసి తింటే మంచిది. దీని వల్ల బరువు పెరగకుండా ఉంటారు. ఇక పాలన్నాన్ని రోజులో ఏ సమయంలో అయినా సరే తినవచ్చు. దీనికి ప్రత్యేకంగా సమయం అంటూ ఉండదు. కానీ నిద్రలేమి ఉన్నవారు రాత్రి పూట తింటే మంచిది. ఉదయం నీరసంగా ఉందని భావించే వారు దీన్ని బ్రేక్ ఫాస్ట్గా తినవచ్చు. దీంతో శరీరానికి తక్షణ శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. రోజంతా యాక్టివ్గా ఉంటారు. ఇలా పాలన్నాన్ని తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# కాంగ్రెస్‌లో మళ్లీ రచ్చ రచ్చ వరంగల్ నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి.

**హనుమకొండ, సెప్టెంబరు13:** మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య వివాదం ముదిరింది. మంత్రి, ఎమ్మెల్యే మధ్య భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ చిచ్చురేపింది. మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలిపై మండిపడ్డారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. తాము ఏది చేసినా నడుస్తోందని మంత్రి కొండా సురేఖ అనుకుంటున్నారని ధ్వజమెత్తారు ఎమ్మెల్యే నాయిని. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా భద్రకాళీ ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారు..? అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా..? అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటీ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకో




నని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికీ..? అని నిలదీశారు ఎమ్మెల్యే నాయిని.తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని వార్నింగ్ ఇచ్చారు. మంత్రి అంటే అందరినీ సమన్వయం చేయాలని సూచించారు. మంత్రి కొండా సురేఖ తీరుపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే, టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటు న్నారు. గతంలో కూడా టీపీసీసీ వరంగల్ కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలు రాకుండా చూసుకోవాలని సూచించింది. కానీ తిరిగి పార్టీలో ముసలం పుట్టడంతో టీపీసీసీ నిర్ణయంపై వరంగల్ కాంగ్రెస్ నేతలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ఎమ్మెల్యే సబిత ఔదార్యం నెల వేతనం మాతృదేవోభవకు విరాళం

**- త్వరలో చెక్కు అందజేస్తాం: కౌశిక్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్:** మాజీమంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడిఅభాగ్యుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.. అభాగ్యుల సేవలో కొనసాగుతున్న మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో గల నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమానికి తన వంతు సాయంగా ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వడానికి ముందుకొచ్చారు. ఆశ్రమం కోసం నిర్మిస్తున్న సొంత భవనం కోసం ఎమ్మెల్యే స్పందించి తన ఒక నెల గౌరవ వేతనాన్ని సాయంగా ప్రకటించాలని కోరుతూ.. ఆశ్రమం నిర్వాహకుడు గట్టు గిరి ఇటీవల సోషల్ మీ డియా వేదికగా వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన సబిత అక్కడి పరిస్థితిని తెలుసుకుని రావాల్సిందిగా తన కుమారుడు కౌశిక్‌రెడ్డిని పురమాయించారు. ఈ క్రమంలో ఆయన శుక్రవారం బీఆర్ఎస్ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డితో కలిసి నాదర్‌గుల్‌లోని ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి అభాగ్యుల వివరాలు, వారికి గిరి



అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా కొనుగోలు చేసిన స్థలంలో చేపట్టిన సొంత భవనం నిర్మాణ పనులను సైతం ఆయన పరిశీలించారు. భవనం కోసం అయ్యే వ్యయాన్ని గిరి ఆయనకు వివరించారు.నెల వేతనం అందజేస్తాం: కౌశిక్‌రెడ్డి వెల్లడిఆశ్రమాన్ని, భవన నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమానికి ఎమ్మెల్యే సబితారెడ్డి సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. గిరి విజ్ఞప్తి మేరకు అభాగ్యుల బాగోగులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే ఒక నెల వేతనం రూ.2.30లక్షలను విరాళంగా అందజేస్తామని ఆయన చెప్పారు. త్వరలోనే తమ అమ్మగారైన సబితారెడ్డి ఆశ్రమాన్ని సందర్శించి సదరు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేస్తారని ఆయన తెలిపారు. గట్టు గిరి మాట్లాడుతూ కేవలం తమ స్థానిక ఎమ్మెల్యే మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉదార హృదయులు స్పందించి భవనం నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొడంగల్‌కు తరలించిన బీడీఎస్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం.

**సిద్దిపేట:** సమాజ భవిష్యత్ ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. నేపాల్, బంగ్లాదేశ్‌లో వచ్చిన విప్లవాలు మన దేశంలో రావద్దంటే సామాజిక నైతిక బాధ్యతలు నేర్పించాలని సూచించారు. సిద్దిపేట వైశ్య భవనంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూజోత్సవంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.యువత డ్రగ్స్, గంజాయికి బానిసలుగా మారుతున్నారని హరీశ్‌రావు అన్నారు. విద్య అనేది ఉద్యోగం కోసమే కాకుండా గొప్ప సమాజ నిర్మాణం కోసం అవసరమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ర్యాంక్ ల కోసమే కాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు శారీరకంగా ఎదిగేందుకు క్రీడల ద్వారా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. క్రీడలు గెలుపు, ఓటమిలను తట్టుకునేందుకు కృషి చేస్తుందని తెలిపారు. డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్స్ పై విద్యార్థులు దృష్టి పెట్టకుండా చూడాలన్నారు. విద్యారంగంలో సిద్దిపేట జిల్లా మొదట స్థానంలో ఉందని హరీశ్‌రావు తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలు చిరస్థాయిగా



నిలిచిపోతాయని పేర్కొన్నారు. రేపటి భవిష్యత్ తరగతి గదులలోనే నిర్మితమవుతుందని.. అది ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమని అన్నారు. సిద్దిపేటను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చామని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్తుల్లా కనిపిస్తున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు. నీ చేతగాని పాలనతో రైతులను అరిగోస పెడుతున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. అన్నదాతలను నడిరోడ్డుకు ఈడ్చి వికృతానందం పొందుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను పోలీసు స్టేషన్లలో పెట్టి ఎరువులు పంపిణీ చేసే పరిస్థితులు తెచ్చిన నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హెచ్చరించారు. రైతులను నేరస్తులుగా పోలీసు స్టేషన్లలో కూర్చోబెట్టిన నీ దుర్మార్గ వైఖరిని యావత్ తెలంగాణ సమాజం గమనిస్తున్నదని. తగిన సమయంలో బుద్ధి చెబుతుందని స్పష్టం చేశారు.సిద్దిపేటకు తెచ్చిన బీడీఎస్ కాలేజీని రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించాడని మండిపడ్డారు. మళ్ళీ మా ప్రభుత్వం వస్తుంది దానిని మేము మళ్ళీ తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవం రోజున ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానం చేయాలన్నారు.

# మావోయిస్టు సుజాత లొంగుబాటుకు కారణం ఇదే.

**హైదరాబాద్, సెప్టెంబరు13:** మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సుజాత తెలంగాణ డీజీపీ జితేందర్ ఎదుట (శనివారం) లొంగిపోయారు. సీపీఐ మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్‌గా సుజాత ఉన్నారు. సుజాత అలియాస్ పోతుల కల్పన గద్వాలకు చెందిన వారు. 1984లో కిషన్‌జీని వివాహం చేసుకున్నారు సుజాత. ఆమె మొత్తం 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. 43 ఏళ్లుగా ఆమె అజ్ఞాతంలో ఉన్నారు. సుజాత లొంగుబాటు అనంతరం డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు.మావోలతో చర్చలతో ఉపయోగం లేదు..'మావోయిస్టులతో చర్చలతో ఏలాంటి ఉపయోగం లేదు. గతంలో జరిగిన చర్చలతో ఏలాంటి ఫలితాలు రాలేదు. 43 ఏళ్లుగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో అజ్ఞాతంలో పనిచేశారు సుజాత. అనారోగ్యం దృష్ట్యా సుజాత లొంగిపోయారు. ఆమెపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఆ రివార్డు మొత్తాన్ని డీడీ రూపంలో సుజాతకు అందజేస్తాం. పునరావాసంలో భాగంగా అన్ని ప్రయోజనాలు అందేలా చూస్తాం. ఆగు మల్లోజుల కోటేశ్వరావు అలియాస్ కిషన్‌జీని ఆమె వివాహం చేసుకున్నారు. 2011 నవంబర్‌లో కిషన్ జీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. సుజాత తన అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసుల ఎదుట



లొంగిపోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు 404 మంది యూజీ క్యాడర్లు, నలుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక డివిజన్ కమిటీ కార్యదర్శి, 8 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 34 మంది ఏరియా కమిటీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారు' అని డీజీపీ జితేందర్ పేర్కొన్నారుమావోల లొంగుబాటు సాధ్యం కాదు.'ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు పార్టీలో తెలంగాణకి చెందిన వారు 78 మంది మాత్రమే ఉన్నారు. 15 మంది కేంద్ర కమిటీ సభ్యుల్లో 10 మంది తెలంగాణకు చెందినవారు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటు అనేది అంత సులభంగా జరుగదు. మావోయిస్టులు రెండు, మూడు రోజుల్లో లొంగుబాటనేది సాధ్యం కాదు. పోలీసులకు మావోలు లొంగిపోవాలంటే ప్రాసెస్ ఉంటుంది. దాని ప్రకారం లొంగిపోతారు. గతేడాది 22 మంది మావోయిస్టులు తెలంగాణలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 10 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. గతంలో కూడా పోలీసులకు మావోయిస్టులకు మధ్య చర్చలు జరిగాయి. అయినా కూడా ఎలాంటి ప్రగతి సాధించలేదు. ఆపరే షన్ కగార్ నేపథ్యంలో మావోయిస్టులు వారిని కాపాడు కునేందుకే చర్చల ప్రతిపాదనను తెరపైకి తీసుకొస్తున్నారు. తెలంగాణ కమిటీలో 11మంది మావోయిస్టులు తెలంగాణ వారు, ఇతర రాష్ట్రాల వారు 62 మంది ఉన్నట్లు గుర్తించాం. తెలంగాణ కమిటీలో మొత్తం 73మంది ఉన్నట్లు గుర్తించాం' అని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలి

**హనుమ కొండ చౌరస్తా, సెప్టెంబర్ 13 :** 5వ ఓపెన్ నేషనల్ అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు వరంగల్ ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబర్ 16 నుంచి 18 వరకు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో నిర్వహిస్తున్నామని.. సమిష్టి కృషితో అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సాంగపాణి తెలిపారు.దేశవ్యాప్తంగా 100 మంది అంతర్జాతీయ అథ్లెట్లతో..శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అథ్లెటిక్స్?అసోసియేషన్, క్రీడాసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో వరంగల్‌లో జరుగనున్న జాతీయ అథ్లెటిక్స్ పోటీలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ.. జాతీయ అథ్లెటిక్స్?పోటీల నిర్వహణపై ఈ నెల 15, 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవనున్నట్లు వారు చెప్పారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో దేశవ్యాప్తంగా 100 మంది అంతర్జాతీయ అథ్లెట్లతో సహా 800



మంది అథ్లెట్లు పాల్గొంటారని తెలిపారు.అథ్లెటిక్స్?ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి 25 మంది సాంకేతిక అధికారులు, 70 మంది రాష్ట్ర సాంకేతిక అధికారులు, 25 మంది స్థానిక అధికారులు, 50 మంది వాలంటీర్లు పాల్గొంటారని చెప్పారు. ఛాంపియన్‌షిప్ యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని, వివిధ ప్రదేశాల నుంచి డ్రాఫ్ట్? చేయబడిన సాంకేతిక అధికారులు, ఏఎఫ్ఐ అధికారులు ఫొటో ఫినిష్ అధికారులు, లైవ్ స్ట్రీమింగ్ బృందానికి హోటల్ వసతి కల్పించనున్నట్లు తెలిపారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వరంగల్‌లో జూనియర్ నేషనల్స్??, ఆలిండియా క్రాస్ కంట్రి రేష్, ఓపెన్ నేషనల్స్ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లు, అనేక రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లు వంటి జాతీయస్థాయి అథ్లెటిక్స్? ఛాంపియన్‌షిప్‌లను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్‌కుమార్ నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరద రాజేశ్వర్‌రావు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో మూసీ ఉగ్రరూపం అధికారులు అలర్ట్

**హైదరాబాద్, సెప్టెంబరు13 :** తెలంగాణతో పాటు భాగ్యనగరంలో భారీ వర్షాలు కురుస్తోండటంతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లకు భారీగా వరద నీరు వస్తోంది. మూసీకి కూడా బారీ స్థాయిలో వరదనీరు చేరడంతో భాగ్యనగరంలో మూసీ ఉగ్రరూపం దాల్చింది. ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీ వరద ప్రవాహం



ప్రమాదకర స్థాయిలో ఉంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల 10 గేట్లు ఎత్తి 8300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదిలారు అధికారులు.ఈ క్రమంలో ముందస్తుగా నార్సింగ్ సర్వీస్ రోడ్డు , ఎంట్రీ, ఎగ్జిట్ మూసివేశారు. ప్రత్యామ్నాయ మార్గాల నుంచి వెళ్లాలని ప్రయాణికులకు ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ క్రమంలో మంచిరేవుల - నార్సింగ్‌కు రాకపోకలు బంద్ చేశారు.మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి కూడా మూసీ వరద ప్రవహిస్తోండటంతో జియాగూడ, పురానాపుల్ మధ్య రాకపోకలు మూసివేశారు. అలాగే, జియాగూడ 100 ఫీట్ రోడ్డు పైకి వరదనీరు చేరింది. పురానాపూల్, హైకోర్టుకు వెళ్లే వాహనాలను కార్వాన్ నుంచి దారి మళ్లించారు.

# సీఎం పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి




**ఇల్లెందు, సెప్టెంబర్ 13 :** గ్రూపు-1 అభ్యర్థులకు జరిగిన అన్యాయానికి, విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ ఇల్లెందు నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకుడు కాసాని హరిప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. ఉద్యోగం సాధించాలనే తెలంగాణ నిరుద్యోగ యువత ఆశలపై టీజీపీఎస్సీ నీళు చల్లిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఇల్లెందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు శనివారం జెకె కాలనీలో గల గ్రంథాలయం వద్ద బీఆర్ఎస్వీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఉద్యోగ నియామక ప్రక్రియలో టీజీపీఎస్సీ అవకతవకలకు పాల్పడిందన్నారు.కేవలం రెండు సెంటర్ల నుండే 74 మంది ర్యాంకర్లు ఉండటం పట్ల అనేక అనుమానాలకు తావు ఇస్తుందని, ఇప్పటికీ ఈ విషయంలో హైకోర్టుకు టీజీపీఎస్సీ వివరణ ఇవ్వకపోవడం అనేక అవకతవకలు జరిగాయని అర్థం అవుతుందన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగానే జరిగిన కుట్ర అని, దీని వెనక చాలా మంది పెద్దల హస్తం ఉందన్నారు. గతంలో ఆరు నెలల క్రితమే గ్రూప్ వన్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, అనేక కోట్ల రూపాయల వ్యాపారంతో గ్రూపు వన్ అభ్యర్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల కష్టంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి బేషజాలకు వెళ్లకుండా పరీక్షను తిరిగి నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకులు భూక్య సురేశ్, నెమలి నిఖిల్, ఇంతియాజ్, వైకుంఠం, బిపిన్ నాయక్, ఎస్.కె చాంద్ పాషా, గండమల్ల రామకృష్ణ, గౌస్ పాషా, సోను, కిరణ్, కొండ్రు.రవికాంత్, ఎస్‌కే.వలి, ఎస్‌కే.సమీర్, ఎస్‌కే.సఫిక్, ఎస్‌కే.సోహెల్ పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని కలిసేందుకు వచ్చిన రైతుల అరెస్ట్

**నీలగిరి, సెప్టెంబర్ 13 :** ఎవనికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి ఏడుస్తుంది అన్న చందంగా తయారైంది కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర రైతుల పరిస్థితి. రైతు రుణ మాఫీ మొదలుకొని, పంటకు పెట్టుబడి సాయం, సన్నాలకు బోనస్, కౌలు రైతులకు సాయం, పంటలకు గిట్టుబాటు ధరలు, పంట నష్ట పరిహాలు, చెరువులు, కుంటలు నింపి ఆయకట్టు చివరి భూములకు నీరందించలేకపోవడం, లిఫ్ట్‌లకు మరమ్మతుల లేమి, ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంతా లిస్ట్. ప్రస్తుతం




యూరియా కోసం పొద్దనకా, మాపనక రైతులు పడుతున్న నానా అవస్థలు అందరి కండ్లముందున్నవే. తాజాగా ఇదే కోవలోకి చేరారు రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధిత రైతులు. ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ వల్ల తమకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని విన్నవించుకుందామని గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు భూ నిర్వాసితులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసేందుకు శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చారు.రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి హెచ్ఎండీఏ వెబ్‌సైట్‌లో దక్షిణ భాగం అలైన్‌మెంట్ విడుదల చేసి ఈ నెల 15వ తేదిలోగా అభ్యంతరాలను తెలిపాలని కోరుతూ ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. దీంతో బాధిత రైతులు నల్లగొండ పర్యటనలో ఉన్న మంత్రి కోమటిరెడ్డిని కలిసేందుకు వచ్చారు. జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో గల ఇందిరా భవన్ వద్ద మంత్రిని కలిసి మెమొరాండం ఇచ్చి వెళ్దామని ఎదురు చూస్తున్నారు. ఈ విషయం తెలిపిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. తాము ఎలాంటి ఆందోళన చేయడం లేదని, మంత్రికి వినతి అందజేసి వెళ్లిపోతామని ఎంత బ్రతిమాలినా వినకుండా పోలీసులు వారిని బలవంతంగా ఈడ్చుకెళ్లి పోలీస్ వాహనంలో పడేశారు.ఈ క్రమంలో బాధితులకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.

# నల్గొండకు అన్యాయం జరిగితే సహించం.




**నాగర్ కర్నూల్ :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గండి కొట్టి నల్లగొండ జిల్లాకు నీటిని తరలించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసేందుకు పూనుకుంటే పార్టీలకతీతంగా ఉద్యమిస్తానని, అందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో పెద్దదిగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటున్నదని, అలాంటి ప్రయత్నాలు మానుకోకుంటే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డిని , ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

Saturday,september,13,2025

ఆదివారం,
సెప్టెంబర్ 14, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# జగన్ మాటలు విడ్డూరంగా ఉన్నాయి పెమ్మసాని సెటైర్లు



**గుంటూరు జిల్లా, సెప్టెంబరు13:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖం స్ట్రాంగ్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకొని.. అభివ ృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. (శనివారం) గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలను పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలిం చారు. ఈ సందరరేగా పెమ్మసాని మాట్లాడారు. ప్రజలను జగన్ ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చు.. కానీ ప్రతిసారి మోసం చేయలేరని విమర్శించారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని ప్రశంసించారు పెమ్మసాని చంద్రశేఖర్.ఎవరికీ అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఎయిమ్స్‌కు నీళ్లు, రోడ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మహిళా కళాశాలను కూడా కాపాడలేని అసమర్థత జగన్ ప్రభుత్వానిదని విమర్శించారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం చూస్తే నవ్వు వస్తోందని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సెటైర్లు గుప్పించారు.

# వైసీపీలో తీవ్ర విషాదం కీలక నేత కన్నుమూత

## - తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి మృతి




**అనంతపురం:** వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి(70) మృతి చెందారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని పొలంలో పనులు చేయిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయారు. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. భాస్కర్‌రెడ్డిసుదీర్ఘ కాలం కాంగ్రెసపార్టీలో పనిచేశారు. ఆత్మకూరు మండల ఎంపీపీగా పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవిత జడ్పీ వైపీసీ ఆవిర్భావం తర్వాత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని నగరంలోని రామచంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. భాస్కర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్‌రెడ్డికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఏపీలో అమానుషం బీ ఫార్మసీ విద్యార్థిని దారుణ హత్య




**నెల్లూరు, సెప్టెంబరు13 :** నెల్లూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద బీఫార్మసీ విద్యార్థిని మైథిలి ప్రియ దారుణ హత్యకు గురైంది. ఇటీవల బీఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తిచేసింది మైథిలిప్రియ. ఆమెతో మాట్లాడాలని రూమ్‌కి పిలిచి, కత్తితో పొడిచి చంపేశాడు స్నేహితుడు నిఖిల్ అయితే, మైథిలిప్రియ ప్రేమకు నిరాకరిం చినందుకే నిందితుడు హతమార్చి ఉంటా డని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. యువతిని హత్యచేసిన అనంతరం పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు నిందితుడు నిఖిల్. మైథిలిప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు పోలీసులు. మైథిలిప్రియ మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిందితుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబసభ్యులు, డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీలో 14 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ కడప జిల్లా ఎస్పీగా నచికేత్




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో 14 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించగా మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ఐపీఎస్‌లను బదిలీ చేశారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీగా ఉమామహేశ్వర్ ను నియమించారు.నెల్లూరు జిల్లా ఎస్పీగా అజిత వేజెండ్ల, తిరుపతి జిల్లా ఎస్పీగా సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ కునుగిలి, కడప జిల్లా ఎస్పీగా నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీగా సునీల్ షెరాన్, విజయనగరం జిల్లా ఎస్పీగా ఏఆర్ దామోదర్, కృష్ణా జిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీగా వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీగా డి. కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు, చిత్తూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్‌కుమార్‌ను నియమించారు.

# ప్రతిసారి ప్రజలను మోసం చేయలేరు.



**గుంటూరు:** వైసీపీ అధినేత జగన్ రెడ్డికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకొని.. అభివృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలను స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలసి ఆయన పరిశీలించారు. కళాశాల అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు..ప్రజలను ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చు.. కానీ ప్రతిసారి మోసం చేయలేరని మాజీ సీఎం జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని పెమ్మసాని హితవు పలికారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని తెలిపారు. ఎవరికీ అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసని చెప్పుకొచ్చారు. గత వైసీపీ హయాంలో మంగళగిరి ఎయిమ్స్‌కు కనీసం నీళ్లు, రోడ్లు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సెటైర్లు వేశారు.

# ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ నోటీసులు




**గుంటూరు జిల్లా, సెప్టెంబరు13 :** బీ ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా (తల్లిదండ్రులు శంషాద్ బేగం, ఇక్బాల్ భాషకు సీబీఐ అధికారులు(శనివారం) నోటీసులు ఇచ్చారు. అనుమానిత నింది తుడు సత్యం బాబుపై నమోదైన పలు సెక్షన్లపై అభిప్రాయం తెలపాలంటూ ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు నోటీసులు జారీచేశారు.అయితే, సీబీఐ నోటీసులను తిరస్కరిం చారు శంషాద్ బేగం, ఇక్బాల్ భాష. ఈ కేసుకు సంబంధించి జూన్‌లోనే దర్యాప్తు ముగిసింది అంటూ సీల్డ్ కవర్‌లో కోర్టుకు నివేదిక సమర్పించారు సీబీఐ అధికారులు. దర్యాప్తు ముగిసిన తర్వాత మళ్లీ నోటీసులు ఇవ్వడమేంటంటూ ప్రశ్నిస్తున్నారు ఆయేషా మీరా తల్లిదండ్రులు. అసలు దర్యాప్తు రిపోర్టులో ఏముందో తమకు కనీస సమాచారం ఇవ్వలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.దర్యాప్తు వివరాల కాపీని తమకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు ఆయేషా మీరా తల్లిదండ్రులు. తాము ఏపీ ప్రభుత్వం ద్వారా సీబీఐని ఆశ్రయించామని, ఈ కేసులో ఏపీ ప్రభుత్వం బాధ్యత కూడా ఉందని వారు చెబుతున్నారు. సీబీఐ ద్వారా కూడా తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెంటనే స్పందించాలని ఆయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, ఇక్బాల్ భాష డిమాండ్ చేశారు.

# ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టారు జగన్ అండ్ కోపై మాధవ్ ఫైర్



**విశాఖపట్నం, సెప్టెంబరు13 :** గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. (శనివారం) విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందరరేగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్.సారథ్యం యాత్రకు విశేష స్పందన.సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాళికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్.స్టీల్ ప్లాంట్‌పై అపోహలు.'కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్‌టీ సాహసోపేతమైన నిరయం. కేంద్ర ప్రభుత్వ నిర?యంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివ ృద్ధి చెందుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత ్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొ దట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగి పోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదు' అని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# సినిమాలు చేసేందుకు కాదు మీకు ప్రజలు ఓట్లేసింది.



**అమరావతి :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు.. సూపర్ ప్లాప్ అని మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా ఆరోపించారు. అబద్ధాలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ అనంతపురంలో కూటమి నేతలు చేసిన స్కిట్‌ను ప్రజలందరూ చూశారని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రెండేళ్ల రాష్ట్ర సంపదను దోచుకుని ప్రజలకు ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కూటమికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు తలలు పట్టుకుంటున్నారని పేర్కొన్నారు.కూటమి నేతలకు ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని ఆర్కే రోజా విమర్శించారు. ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టాలని చంద్రబాబు అనుకున్నారా అని ప్రశ్నించారు. అదే జగన్ మొదటిసారిగా ముఖ్యమంత్రి అయ్యాక 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని చూశారన్నారు. కానీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.షూటింగ్‌లు చేసుకోవడానికి కాదు మీకు ఓటేసిందిషూటింగ్‌లు చేసుకోవడానికి కాదు పవన్ కల్యాణ్‌కు ప్రజలు ఓట్లు వేసిందని ఆర్కే రోజా విమర్శించారు. ప్రభుత్వ ధనంతో స్పెషల్ ఫ్లైట్‌లో తిరగడానికి కాదు పవన్‌కు ఓట్లు వేసిందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సమస్యలను జనసేన అధినేత పట్టించుకోకుండా ప్యాకేజీలు తీసుకుంటూ కాలం గడిపేస్తున్నారని విమర్శించారు. బుర్ర ఉన్న వెదవ ఎవరూ కూడా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు మద్దతు ఇవ్వరని.. కానీ పవన్ కల్యాణ్ మాత్రం తల ఆడించారని ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్‌కు ఓట్లు వేసినందుకు ప్రజలు సిగ్గుపడుతున్నారని మండిపడ్డారు.అది ప్రజెంటేషన్ కాదు.. ఫ్రస్టేషన్‌హోంమంత్రి అనిత మెడికల్ కాలేజీల విషయంలో చూపించింది ప్రజెంటేషన్ కాదు.. ఫ్రస్టేషన్ అని రోజా విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన ఫేక్ వీడియోలతో మంత్రులు మెడికల్ కాలేజీల విషయంలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త పిచ్చోడు పొద్దెరగడు అన్నట్లుగా మంత్రి సవిత తీరు ఉందని ఎద్దేవా చేశారు. మొదటి సారి ఎమ్మెల్యే, మంత్రి అయినప్పటికీ.. తమ ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ పూర్తి చేసుకోవడం చేతకావడం లేదని విమర్శించారు. నేను రాజమండ్రి, విజయనగరం, పాడేరు, నంద్యాల, మచిలీపట్నం మెడికల్ కాలేజీల దగ్గరకు వస్తాను.. దమ్ముంటే మంత్రులు అక్కడికి రావాలని సవాలు విసిరారు. వైఎస్ జగన్ పూర్తి చేసిన కాలేజీలను చూపిస్తానని తెలిపారు.ఓడిపోయినప్పుడు మీరు ఎక్కడున్నారు అబద్ధాలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారని రోజా విమర్శించారు. చంద్రబాబుకు విజన్ ఉంది.. విస్తరాకుల కట్ట ఉందని చెప్పుకోవడమే తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ పూర్తి స్థాయిలో సిద్ధం కావాలంటే ఏడేళ్ల సమయం పడుతుందని.. ఎయిమ్స్ పూర్తి కావడానికి తొమ్మిదేళ్లు పట్టిందని తెలిపారు. మెడికల్ కాలేజీలు ఎలా వచ్చాయనే కనీస అవగాహన కూడా మంత్రులకు లేదని విమర్శించారు. కొవిడ్ సమయంలో ప్రజలు ఎలా ఇబ్బందులు పడ్డారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. కొవిడ్ సమయంలో పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు, నారా లోకేశ్ మెప్పు పొందడం కోసం మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. జగన్ బెంగళూరులో ఉంటే.. ఓడిపోయినప్పుడు టీడీపీ, జనసేన ఎక్కడ ఉన్నారని నిలదీశారు.

# వామపక్షాలను నమ్మొద్దు అమరావతి శరవేగంగా సాగుతోంది




**విశాఖపట్నం :** విశాఖ ఉక్కు పరిశ్రమ లో ఏదో జరిగిపోతోందని అపోహలు సృష్టిస్తున్నారని, స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని బయటకు చెప్పడం లేదని ఏపీ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో సారథ్య యాత్ర ముగింపు సందర్భంగా తమ పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లపై శనివారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం జరుగుతోందని, ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని బీజేపీ పార్టీ మొదట కోరిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతుందన్నారు. విశాఖలో సారథ్య యాత్ర బహిరంగ సభలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని మాధవ్ ప్రకటించారు. విశాఖలోని రైల్వే మైదానంలో జరిగే బహిరంగ సభలో ప్రతి బీజేపీ కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించగా, ఈ సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. ప్రధాని మోడీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీ ప్రతి కార్యకర్త పనిచేయాలని సారథ్యం యాత్ర నిర్వహించామన్నారు. సారథ్యం యాత్రలో వైతాళికులను గుర్తించి వారిని స్మరించుకున్నామన్నారు. ఈ సారథ్యం యాత్ర లో చాయ్ పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయన్నారు. అక్టోబర్ 2 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తామన్నారు. నెక్స్ట్ జనరేషన్ (జీ ఎస్ టి సాహసోపేతమైన నిర్ణయమని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయని వివరించారు. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విశాఖలో పర్యటిస్తారని, అనంతపురం లోసూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమై ందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్ డి ఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామా ఆడిందని, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించారని మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం మైనారిటీల నిధులను దారిమళ్లించిందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్ట ప్రసాద్, నాగోతు రమేష్ నాయుడు పాల్గొన్నారు.

# ఆ విషయాన్ని పవన్ కల్యాణ్ అర్థం చేసుకోవాలి



**రాజమండ్రి:** చంద్రబాబు సర్కార్‌పై వైసీపీ యువ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే అక్రమ అరెస్టులు ఉంటాయని తెలుసని అన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో శనివారం ఉదయం ఆయన ములాఖత్ అయ్యారు.రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డితో కలిసి మిథున్ రెడ్డిని బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.సుగాలి ప్రీతి కేసులో టీడీపీ నాయకులపైనే ఆమె తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారనే విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అర్థం చేసుకోవాలని బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి సూచించారు.. ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు ఆశ్చర్యం కలిగించలేదని అన్నారు. పక్కా ప్లాన్ ప్రకారమే మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని తెలిపారు. దేశంలోనే పెద్దస్థాయికి ఎదిగిన వ్యక్తి మిథున్ రెడ్డి అని కొనియాడారు. చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి పెద్ద స్థాయిలో ఉంటే భవిష్యత్తులో టీడీపీకి ఇబ్బందని భావించి అక్రమ కేసులో అరెస్టు చేశారని ఆరోపించారు. కూటమి గాలి వీచినప్పటికీ ఉమ్మడి రాష్ట్రానికి మాజీ సీఎంగా పనిచేసిన కిరణ్‌కుమార్ రెడ్డిపై మిథున్ రెడ్డి విజయం సాధించారని తెలిపారు. ఆయన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికే అరెస్టు చేశారని ఆరోపించారు. ఇటువంటి కేసులు ఎక్కువ కాలం నిలబడవని అన్నారు.కథలు చెప్పి వాటిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మండిపడ్డారు. 30 వేల మంది అమ్మాయిలు మిస్సయ్యారని గతంలో ఆరోపించారని.. అధికారంలోకి వచ్చాక ఒక్కరినైనా తిరిగి తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. కల్తీ లిక్కర్ తాగి వందలాది మంది చనిపోయారని అన్నారని.. వాటిలో ఒక్కదానికైనా ఆధారా లు ఉన్నాయా అని నిలదీశారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది ఆస్పత్రి పాలైతే ఒక్క కేసు అయినా నమోదు చేశారా అని ప్రశ్నించారు.గత వైసీపీ ప్రభుత్వం సుగాలి ప్రీతి కేసు ఆధారాలు చెరిపేసిందని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం దుర్మార్గమని బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మండిపడ్డారు. సుగాలి ప్రీతి కేసులో టీడీపీ నాయకులపైనే ఆమె తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారనే విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో యువతకు జరుగుతున్న అన్యాయంపై దశలవారీగా ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
Saturday,september,13,2025
ఆదివారం,
సెప్టెంబర్ 14, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# చిరాగ్ సీఎం మాత్రమే కాదు ప్రధాని కూడా అవ్వాలి



**బిహార్:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు మరికొన్ని రోజుల్లో జరగనుండగా, అప్పుడే అక్కడ రాజకీయాలు వేడెక్కాయి. అధికార, విపక్షాల నాయకులు చర్చనీయాంశమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై అనేక పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ రెండు కూటములు ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.అదే సమయంలో కేంద్రమంత్రి, ఎల్‌జేపీ (రాంవిలాస్) పార్టీ అధినేత చిరాగ్ పాసవాన్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి చిరాగ్ ముఖ్యమంత్రి కావాలని రాజకుమారి దేవి అన్నారు. అంతే కాదు దేశానికి ప్రధానమంత్రి కూడా కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే జరిగితే ఎంతో బాగుంటుందని, తన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. అయితే చిరాగ్, సీఎం నీతీశ్ కుమార్?తో కలిసి ఎన్డీఏలో ఉన్నారు."చిరాగ్ బాబును ముఖ్యమంత్రిగా కాకుండా ప్రధానమంత్రిగా చూడాలనుకుంటున్నాను. చిరాగ్ బాబు మనల్ని చూసుకుంటున్నారు. చిరాగ్ పాశ్వాన్ ముందుకు సాగి ఆయన ముఖ్యమంత్రిగా కాకుండా ప్రధానమంత్రి కావాలని నేను కోరుకుంటున్నాను, అది నాకు సంతోషాన్నిస్తుంది. నా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి"మరి పశుపతి పరాస్ గురించి మీడియా అడిగిన ప్రశ్నకు, 'పశుపతి పరాస్ జీ మాకు ఏమీ చెప్పలేదు. అందువల్ల, పశుపతి పరాస్ జీ ఎవరికి టికెట్ ఇస్తారనే దాని గురించి నాకు ఎటువంటి సమాచారం లేదు' అని తెలిపారు. తన ప్రాంతంలో చిరాగ్ పాస్?వాన్ అభ్యర్థికి మద్దతు ఇస్తానని, అతడికి మాత్రమే ఓటు వేస్తానని రాజకుమారి దేవి స్పష్టంగా చెప్పారు.రామ్ విలాస్ పాసవాన్ రెండో భార్య కొడుకే చిరాగ్! వాస్తవానికి, చిరాగ్ పాస్‌వాన్ తండ్రి, దివంగత నాయకుడు రామ్ విలాస్ పాస్?వాన్ రెండు వివాహాలు చేసుకున్నారు. మొదటి వివాహం ప్రస్తుతం ఖగారియాలోని షహర్బన్నీలో నివసిస్తున్న రాజకుమారి దేవితో జరిగింది. రెండో వివాహం రీనా పాస్‌వాన్‌తో జరిగింది. చిరాగ్ రీనా పాశ్వాన్ కుమారుడే. ఆయన రాజకుమారి దేవిని బడి మా అని పిలుస్తారు.అయితే ఇటీవల ఒక కార్యక్రమంలో చిరాగ్ పాస్?వాన్ 'బీహార్ నన్ను పిలుస్తోంది' అని అన్నారు. చిరాగ్ బీహార్ ముఖ్యమంత్రి అవుతారని పరోక్షంగా ఆయన చేసిన ప్రకటనపై చర్చ ప్రారంభమైంది. అయితే, నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎన్డీఏ ఇంకా సిద్ధమవుతోంది. సీఎం ఎవరు అనే దానిపై ఫలితాల తర్వాత నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం సీట్ల పంపకంపై దృష్టి కేంద్రీకరించింది.ప్రస్తుతం బిహార్‌లోని ఎన్డీఏ ప్రభుత్వంలో చిరాగ్ పాసవాన్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) కూడా మిత్రపక్షంగా ఉంది. అయితే, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, అన్ని స్థానాల్లో బరిలోకి దిగుతుందని కేంద్రమంత్రి ఇప్పటికే సూచనప్రాయంగా వెల్లడించారు. ఆ తర్వాత నీతీశ్ సర్కారుకు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని అన్నారు."నేరస్థుల ముందు బిహార్ యంత్రాంగం తేలిపోతోంది. హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు నిరంతరం జరుగుతున్నా యి. ఈ నేరాలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమై ందని అనిపిస్తోంది. క్రైమ్ రేటును ప్రభుత్వం తగ్గించలే కపోతోంది. బిహార్‌లో ప్రజలు సురక్షితంగా ఉండలేక పోతున్నారు. ప్రజలను రక్షించలేని స్థితిలో ఉన్న ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నందుకు అసంతృప్తిగా ఉంది. ఇకనైనా ప్రభుత్వం మేలుకోవాల్సిన సమయం వచ్చింది. నేరాల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలి" అని చిరాగ్ పాసవాన్ విమర్శించారు.

# రాహుల్ గాంధీ వర్సెస్ యూపీ మంత్రి



**లక్నో:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, యూపీ మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్ మధ్య వాగ్వాదం జరిగింది. రాయ్‌బరేలీ నియోజకవర్గం జిల్లా అభివృద్ధిపై జరిగిన దిశా మీటింగ్‌లో ఆ ఇద్దరి నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. సెప్టెంబర్ 11వ తేదీన ఈ ఘటన జరిగింది. దానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతున్నది. నియోజకవర్గా అభివృద్ధి పనులపై చర్చ జరుగుతున్న సయమంలో.. ఇద్దరి మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. దీంతో ఆ ఇద్దరూ గట్టిగా అరిచారు. తమ వాదనలను వినిపించే ప్రయత్నం చేశారు.ఒకవేళ రాయ్‌బరేలీ నియోజకవర్గం ప్రజల తరపున రాహుల్ గాంధీ పోరాడితే అప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు. కానీ దిశా మీటింగ్ వేదికగా పార్టీ రాజకీయాలు ప్రచారం చేసినా, ప్రభుత్వాన్ని విమర్శించినా ఊరుకునేది లేదన్నారు. దిశా మీటింగ్‌కు నియోజకవర్గ ఎంపీ చైర్ చేస్తారని, గ్రామీ అభివృద్ధి శాఖకు చెందిన 43 ప్రోగ్రామ్‌ల నిర్వహణ ఆ ఎంపీ బాధ్యతలోనే ఉంటుందని మంత్రి దినేశ్ అన్నారు. కానీ రాహుల్ గాంధీ అన్ని కార్యక్రమాలకు ఓనర్ తరహాలో ఫీలవుతున్నారని, దీన్ని సహించేది లేదని మంత్రి దినేశ్ తెలిపారు.కలెక్టరేట్‌లోని బచత్ భవన్‌లో కేంద్ర స్కీమ్‌లపై ఆ మీటింగ్‌లో సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి అమేథీ ఎంపీ, దిశా చైర్‌పర్సన్ కిశోరీ లాల్ శర్మ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# ఆదిత్య ఠాక్రే బురఖాలో ఇండియా-పాక్ మ్యాచ్ చూస్తారు




**ముంబై:** బీజేపీ నేత, మహారాష్ట్ర మంత్రి నితేష్ రాణే ( వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే బురఖాలో ఇండియా-పాక్ మ్యాచ్ చూస్తారని ఎగతాళి చేశారు. అంతేకాక పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు కూడా ఆయన చేస్తారని అన్నారు. దుబాయ్‌లో ఇండియా-పాకిస్తాన్ మధ్య జరుగనున్న ఆసియా కప్ మ్యాచ్‌పై వివాదం నెలకొన్నది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడిలో పాక్ ఉగ్రవాదులు 26 మంది భారత పౌరులను కాల్చి చంపారు. ఈ సంఘటన తర్వాత పాక్‌తో భారత్ జట్టు ఆడాలన్న బీసీసీఐ నిర్ణయాన్ని ఆదిత్య ఠాక్రే ఖండించారు. బీసీసీఐ దేశ వ్యతిరేకిగా మారుతోందని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీపై శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మండిపడ్డారు. ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తూ మహారాష్ట్ర అంతటా 'సిందూర్' పేరుతో నిరసనలు చేపడతామని ప్రకటించారు.కాగా, ఆదిత్య ఠాక్రే వ్యాఖ్యలపై బీజేపీ మంత్రి నితేష్ రాణే స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదిత్య ఠాక్రే బురఖాలో దాక్కుని క్రికెట్ మ్యాచ్‌ను రహస్యంగా చూస్తారని రాణే ఎగతాళి చేశారు. 'ఆదిత్య ఠాక్రే రేపు ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్‌ను బురఖాలో దాక్కుని చూస్తాడు. పాకిస్తాన్ జిందాబాద్ నినాదాలు కూడా అతడు చేస్తాడు' అని ఆరోపించారు. శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ మెరైన్ డ్రైవ్‌లో బ్లాక్ టిక్కెట్లు అమ్ముతారని మంత్రి నితేష్ రాణే అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి.

# నిర్వహణపై నిర్ణయాధికారం మాదే - సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్



**న్యూ ఢిల్లీ :**నిర్ణీత కాల వ్యవధుల్లో దేశవ్యాప్తంగా 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయితే, తమ ప్రత్యేక అధికార పరిధికి విఘాతం కలుగుతుం దని సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ'కు సంబంధించి న విధానంపై పూర్తి విచక్షణతో స్వతంత్రంగా నిర్ణయాన్ని తీసుకునే అధికారం తమకు ఉందని పేర్కొంది. ఈ విషయంలో ఇతర సంస్థలతో నిమిత్తం లేకుండా పనిచేసే స్వేచ్ఛ తమకు ఉందని ఈసీ చెప్పింది. ఈ మేరకు తన వాదనలతో సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్‌ను ఎన్నికల సంఘం దాఖలు చేసింది.దేశవ్యాప్తంగా నిర్ణీత కాల వ్యవధుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించా లని ఈసీకి ఆదేశాలు ఇవ్వాలంటూ అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. ప్రత్యేకించి ఎన్నికలకు ముందు తప్పకుండా దేశమంతటా ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. ఈ పిటిషన్‌లోని వాదనలను కౌంటర్ చేస్తూ తాజాగా ఈసీ కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియతో ముడిపడిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తమకు రాజ్యాంగపరమైన, చట్టపరమైన అధికారాలు ఉన్నాయని అఫిడవిట్‌లో ఈసీ ప్రస్తావించింది. అందుకే 2025 జులై 5న బిహార్ మినహా దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల (సీఈఓలు)కు ఓటరు జాబితాల సవరణ ప్రక్రియకు సన్నాహాలు చేయమనే ఆదేశాలు ఇచ్చామని తెలిపింది. అందుకోసం రెఫరెన్స్ తేదీగా 2026 జనవరి 1ని పరిగణించాలని నిర్దేశించామని పేర్కొంది.

# పైజామా లేకుండా టీవీ చర్చలో పాల్గొన్న బీజేపీ నేత



**ముంబై:** బీజేపీ నేత, ఆ పార్టీ అధికార ప్రతినిధి పైజామా ధరించకుండా టీవీ చర్చా కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఆయన అర్ధనగ్నంగా కనిపించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ బీజేపీ నేతపై ప్రతిపక్ష నేతలు మండిపడ్డారు. సెప్టెంబర్ 12న న్యూస్ 18 టీవీ ఛానల్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా పాల్గొన్నారు. అమిష్ దేవ్‌గన్ హోస్ట్‌గా వ్యవహరించిన 'ఆర్ పార్' షోలో పాల్గొనే అతిథులను ఆయన పరిచయం చేశారు. ఈ సందర్భంగా గౌరవ్ భాటియా ప్యాంటు లేకుండా కేవలం గులాబీ రంగు కుర్తా మాత్రమే ధరించి కనిపించారు. పైజామా ధరించకుండా అర్ధనగ్నంగా ఉన్న ఆయన తన కుర్తాను సర్దుబాటు చేసుకున్నారు. లైవ్‌లో జరిగిన ఆ చర్చా కార్యాక్రమాన్ని అలాగే కొనసాగించారు.కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు గౌరవ్ భాటియా తీరుపై మండిపడ్డారు. 'సిగ్గులేని వ్యక్తి, పైజమా లేకుండా అసభ్యకరంగా టీవీ చర్చలో కూర్చున్నాడు. ఆయనకు సిగ్గు అనిపించడం లేదా? గౌరవ్ భాటియా చూపించిన దృశ్యం నిజమైన బీజేపీ పాత్ర. ఈ సిగ్గులేని వ్యక్తులు రోజంతా ఇతరుల గురించి అర్థంలేని మాటలు మాట్లాడతారు. కానీ వారి సొంత వ్యక్తిత్వం, ప్రవర్తన అందరికీ కనిపించేలా బహిరంగంగా ఉన్నాయి' అని విమర్శించారు. మరోవైపు లైవ్ టీవీ కార్యక్రమంలో అశ్లీలతను ప్రదర్శించిన గౌరవ్ భాటియాపై నెటిజన్లు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధనగ్నంగా కనిపించిన ఆయనపై కేసు నమోదు చేసి చట్టప రమైనతీసుకోవాలని ఒక మహిళా న్యాయవాది డిమాండ్ చేశారు.

# ఎయిర్ బెలూన్‌లో మంటలు సీఎంకు తృటిలో తప్పిన ప్రమాదం



**భోపాల్:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ కు శనివారం నాడు తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ఎక్కేందుకు సిద్ధమవు తున్న హాట్ ఎయిర్ బెలూన్‌కు మంటలు అంటుకున్నాయి. దీంతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. అప్రమ త్తమైన భద్రతా సిబ్బంది మంటలను అదుపు చేయడంతో సీఎంకు ప్రమాదం తప్పింది. మంద్‌సౌర్‌లోని గాంధీ నగర్ ఫారెస్ట్ రిట్రీట్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.ముఖ్యమంత్రి ఎయిర్ బెలూన్ ఎక్కడానికి సిద్ధమవుతుండగా బెలూన్ దిగువ భాగంలో మంటలు అంటుకున్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. భద్రతా సిబ్బంది మంటలను అదుపుచేసి, ముఖ్యమంత్రి ట్రాలీని పట్టుకోవడంతో ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారు. వెంటనే ఆయనను అక్కడి నుంచి భద్రతా సిబ్బంది తరలించింది.ప్రమాదం కాదన్న అధికారులుకాగా, ఈ ఘటనపై మంద్‌సౌర్ జిల్లా కలెక్టర్ అదితి గార్గ్ వివరణ ఇచ్చారు. మంటలు వచ్చినట్టు వచ్చిన కథనాలు పూర్తిగా తప్పని అన్నారు. బెలూన్‌ను పరిశీలించేందుకే సీఎం వచ్చారని, సీఎం బెలూన్ ఎక్కలేదని చెప్పారు. మంటలు రావడంపై మాట్లాడుతూ, బెలూన్‌ను లిఫ్ట్ చేసేందుకు అందులోని గాలిని హీట్ చేయడం అనేది స్టాండర్డ్ ప్రాసెస్ అని చెప్పారు. ఏడేళ్ల అనుభవం ఉన్న బెలూన్ పైలెట్ మహమ్మద్ ఇర్ఫాన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బెలూన్ కోసం ఎల్పీజీ, ఫైర్‌ప్రూఫ్ కెవ్లార్ మెటీరియల్ వాడతామని, పూర్తి భద్రతా ప్రమాణాలకు లోబడి ఈ ప్రక్రియ ఉంటుందని చెప్పారు.

# పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌ల విషయంలో భారత్ వైఖరి మారలేదు: అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌లో భాగంగా సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా టీమ్ ఇండియా పాకిస్థాన్‌తో తలపడనుండటంపై భారత అభిమానుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై బీజేపీ ఎంపీ, కేంద్ర క్రీడాశాఖ మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ వివరణ ఇచ్చారు. మల్టీనేషనల్ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో భారత్ తలపడాల్సి వచ్చినా.. ఎట్టి పరిస్థితుల్లోనూ ద్వైపాక్షిక టోర్నమెంట్లు ఆడదని చెప్పారు. ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాల విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.టోర్నమెంట్ నిబంధనల ప్రకారంగానే మల్టీనేషనల్ టోర్నమెంట్లలో భారత్ పార్టిసిపేషన్ ఉంటుందని, అంతమాత్రాన దౌత్య, జాతీయ విధానాలను ఇండియా మార్చుకున్నట్టు కాదని అనురాగ్ ఠాకూర్ మీడియాతో శనివారం నాడు మాట్లాడుతూ చెప్పారు. 'మల్టీనేషనల్ టోర్నమెంట్లను ఏసీసీ కానీ ఐసీసీ కానీ నిర్వహించినప్పుడు ఆయా దేశాలు అందులో పాల్గొనడం తప్పనిసరి. అలా చేయకుంటే ఆ దేశాలను టోర్నమెంట్ నుంచి ఎలిమినేట్ చేస్తారు. అలాగే ప్రత్యర్థి జట్లకు పాయింట్లు జోడిస్తారు. అయితే పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లో పాల్గొనరాదని భారత్ చిరకాలంగా అనుసరిస్తున్న వైఖరికి కట్టుబడి ఉన్నాం' అని చెప్పారు.భారత్‌పై ఉగ్రదాడులు ఆపేంతవరకూ పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్ అడరాదనే నిర్ణయం చాలాకాలం క్రితమే తీసున్నట్టు అనురూగ్ ఠాకూర్ చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఇండియా మ్యాచ్‌ను రద్దు చేయాలని విపక్ష ఏఐఎంఐఎం, శివసేన (యూబీటీ) తదితర పార్టీలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఠాకూర్ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది.రక్తం-క్రికెట్ కలిసి ప్రవహించవు భారత్-పాక్ మ్యాచ్‌పై శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, ఆదివారం జరిగే మ్యాచ్‌కు వ్యతిరేకంగా తమ పార్టీ నిరసన తెలుపుతుందని చెప్పారు. 'రక్తం-క్రికెట్ కలిసి ప్రవహించవు' అని అన్నారు. పాక్‌తో భారత్ మ్యాచ్‌పై మహారాష్ట్ర కాంగ్రెస్ మండిపడింది. ఇది పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన కుటుంబాలు, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లను అవమానించడమే అవుతుందని పేర్కొంది. మ్యాచ్‌కు అనుమతించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతుందని ఎన్‌సీపీ(ఎస్‌పీ) చీఫ్ శరద్ పవార్ వ్యాఖ్యానించారు. ఇండియా-పాక్ మధ్య దుబాయ్‌లో సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై తాత్కాలిక స్టే ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీంకోర్టు గత గురువారం నాడు

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో 51 ఏళ్ల వ్యక్తికి మరణశిక్ష



**మంగుళూరు:** కర్నాటకలోని మంగుళూరుకోర్టు 51 ఏళ్ల వ్యక్తికి మరణశిక్ష విధించింది. పోక్సో కేసులో విచారణ చేపట్టారు. 13 ఏళ్ల మైనర్ బాలికను అత్యాచారం, మర్డర్ చేసిన కేసులో ఈ విచారణ జరిగింది.అదనపు జిల్లా సెషన్స్ జడ్జ కేఎస్ మన్నూ శుక్రవారం ఈ కేసులో ఆదేశాలు జారీ చేశారు. నిందితుడు ఫకీరప్ప హనుమప్ప మదరపై పలు కేసులు ఉన్నాయి. బెల్గావి జిల్లాలోని సావదత్తి తాలూకాలోని హంచినాల్ గ్రామం అతని స్వస్థలం. 2024, ఆగస్టు 6వ తేదీన మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. బాధిత బాలికను నిందితుడు హత్య కూడ చేశాడు.పన్నంబుర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న అమ్మాయిపై నిందితుడు అఘాయిత్యం చేశాడు. కిరాయి ఇంట్లో ఉంటున్న అతను..ఎవరూ లేని క్షణంలో ఇంట్లోకి ప్రవేశించి రేప్, మర్డర్‌కు పాల్పడ్డాడు. భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 103(1) కింద నిందితుడికి మరణశిక్ష ఖరారు చేశారు. దీంతో పాటు జీవితకాల శిక్షను కూడా వేశారు. కింద 50వేల జరిమానా విధించారు. బీఎన్ఎస్‌లోని 332(ఏ) సెక్షన్ కింద జీవితకాల శిక్షను వేశారు.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు 65 మంది మృతి



**ఇజ్రాయెల్:** హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. డ్రోన్లు, వైమానిక దాడులతో విరుచు కుపడుతోంది. తాజాగా శుక్రవారం కూడా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.గాజా నగరంలోని ఉత్తర ప్రాంతంపై ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. ఈ దాడిలో 65 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. గాజా నగరంలో అట్ ట్వామ్ ప్రాంతంలో ని ఇంటిపై జరిపిన దాడిలో వారంతా మరణించినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ దాడులను పాలస్తీనా గ్రూప్ హమాస్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొందిహమాస్, ఇజ్రాయెల్ దాడులు రెండేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని హమాస్ దాడికి పాల్ప డింది. దీంతో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు. మరో 251 మందిని బందీలుగా హమాస్ పట్టుకెళ్లింది. ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతున్నది. హమాస్ తుదముట్టించే వరకు గాజాపై దాడులు చేస్తామంటూ ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇందులో భాగంగా గాజా స్ట్రిప్‌పై భీకర దాడులు చేపడుతోంది. ఇక ఈ దాడుల్లో ఇప్పటివరకు 64 వేల మందికిపైగా పాలస్తీనియను మృతిచెందారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 64,231 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరో 400 మందికిపైగా ఆచూకీలేకుండా పోయారని తెలిపింది. మృతుల్లో సగానికిపైగా మహిళలు, చిన్నారులు ఉన్నారని పేర్కొంది.

# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్టాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్నప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది.



# పితృపక్షాల్లో తర్పణాలు వదలాలి

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుపతి,సెప్టెంబర్13:** పితృ దోషం ఉంటే ఏ పని చేసినా కలసి రాదు.. ఆరోగ్య సమస్యలు.. ఆర్థిక సమస్యలు.. అన్ని రకాలుగా ఇబ్బందులు వేధిస్తూ ఉంటాయి. పితృదోషం నివారణకు మహాలయ పక్షాల్లోకొన్ని పద్ధతులను పాటించాలని పండితులు చెబుతున్నారు. తించిన మనపూర్వీకులకు ఏటా తర్పణాలు వదలాల్సి ఉంటుంది. వారుచనిపోయినతిథి ఆధారంగా ఏటా తద్దినం లాంటిది పెట్టాలి. అలా చేయనిపక్షంలో పితృపక్షాల్లో అయినా తర్పణాలు వదలాలి. ప్రస్తుతం పితృ పక్షం.. మహాలయ పక్షాలు కొనసాగుతున్నాయి. పితృ దేవతలను అర్చించేందుకు.. వారి ఆశీస్సులు లను పొందేందుకు .. పితృ దేవతలు ఈ నెల 21 వ తేది వరకు అంటే బాద్రపదమాసం అమావాస్య వరకు భూమిపై సంచరిస్తారని ఓ నమ్మిక. బాద్రపదమాసం చివరి 15 రోజులు అంటే కృష్ణ పక్షంలో పితృదేవతలను సంతృప్తి పరచాలని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు అసంతృప్తితో ఉంటే వారి వారసులు అనేక ఇబ్బందులు పడతారని, ఆర్థిక సంక్షోభం.. ఆరోగ్య సమస్యలు కలుగుతాయని చెబుతున్నారు పండితులు. పూర్వీకులను సంతృప్తి చెందితే.. ఈతి భాధలు.. ఆర్థిక బాధల నుంచి.. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఒక్కోసారి .. పూర్వీకులకు ఆబ్దికాలు నిర్వహించడం సాధ్యపడకపోవచ్చు. అలాంటి సమయంలో వారి ఆకలి తీరక వారసులకు శాపం పెడతారు. అలాంటి వారు పితృ పక్షాల్లో అంటే బాద్రపద మాసం కృష్ణ పక్షంలో పూర్వీకులకు శ్రాద్ధం.. పిండ ప్రదానం.. తర్పణాలు వదలాలని పండితులు చెబుతున్నారు. అలాకాని పక్షంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ఎంత సంపాదించినా చేతిలో చిల్లిగవ్వ ఉండదు. ఎప్పుడూ ఏదో అనవసరమైన తప్పని ఖర్చులు వెంటాడుతుంటాయి. అప్పులు పెరగుతాయి. అంతే కాదు వివాహం విషయంలో చాలా సమస్యలు వెంటాడుతాయి. సంబంధాలు



నిశ్చయమైనట్లే అయి ఆగిపోతాయి. ప్రతి విషయంలో ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయి. కొంతమంది ఎప్పుడూ అనారోగ్యానికి గురవుతుంటారు. దీర్ఘకాలిక రోగాలు వేధిస్తుంటాయి. ఏ విషయంపై శ్రద్ధ పెట్టలేకపోతారు. ప్రతి పని విషయంలో కూడా ఆటంకాలు ఏర్పడుతాయి. ఇలాంటి సంకేతాలు జీవితంలో తరచూ సంభవిస్తుంటే.. అలాంటి వారికి పూర్వీకుల శాపం ఉందని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు మరణించిన తిథి రోజు కచ్చితంగా శ్రాద్ధ కర్మలు నిర్వహించాలి. పితృపక్షాలసమయంలో పెద్దలకు..ఆహారం.. నీరు..నువ్వులతో .. తర్పణాలు వదలాలి. పూర్వీకులను అర్చించాలి. బ్రాహ్మణులకు స్వయం పాకం .. దక్షిణ.. వస్త్రదానం చేయాలి. పేదలకు, పేదలకు ఆహారం, బట్టలు, ధాన్యాలు, డబ్బు.. దానం చేయాలి. ఇలా చేయడం వలన పూర్వీకుల ఆత్మ శాంతించి సౌఖ్యం లభిస్తుందని పురాణోక్తి.

# ఆదివాసుల హక్కులకు ఏదీ రక్షణ



ఆదివాసుల జీవన విధానం పర్యావరణం, అడవులు, అక్కడ ఉండే సహజ వనరులు మొదలైన వాటితో ముడిపడి ఉన్నది. కానీ నవీన సమాజం వారి హక్కుల నుండి దూరం చేసే సంక్షోభం నుండి వీరిని రక్షించాల్సిన అనివార్యత ఎంతైనా ఉంది. ఇప్పటికే 1994లో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. కానీ ఆదిమ జనుల హక్కులు, వాటి రక్షణే ధ్యేయంగా, ఆదివాసీల హక్కుల రక్షణకు, వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఐక్యరాజ్య సమితి స్థానిక ప్రజలపై కొనసాగుతున్న హింస, దుర్వినియోగం మీద UNITED NATIONS DECLARATION ON THE RIGHTS OF INDIGENOUS PEOPLES మానవ హక్కుల కౌన్సిల్ ఆదివాసీల హక్కుల రక్షణకై ఒక తీర్మానం జరగాలని సూచించింది. అప్పుడు మానవ హక్కుల కౌన్సిల్, యుఎన్‌ఒలు కలిసి ఆదివాసీల హక్కుల రక్షణకు తీర్మానించాయి.ఈ తీర్మానం 61/295 ప్రకారం జనరల్ అసెంబ్లీ -2007 సదస్సులో ప్రతి ఏటా సెప్టెంబర్ 13 తేదీని ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ హక్కుల దినంగా జరుపుకోవాలని ప్రకటించింది. దీనిని వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చించి ఆదివాసుల హక్కులు, భాషలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆదివాసీలు వివక్షనుండి స్వతంత్రత పొంది శాశ్వతంగా స్వేచ్ఛ పొందడానికి అమలు చేయాల్సిన ముఖ్య అంశాలను వెల్లడించింది. యుఎన్‌ఒ 1982లో ప్రపంచంలోని ఆదివాసీలను విశ్వమానవులుగా గుర్తించినపుడు, వారికున్న ప్రత్యేక హక్కులను రక్షణ కల్పించాల్సిన బాధ్యతను ఈ హక్కుల దినోత్సవం గుర్తుచేస్తుంది.ఈ కమిటీ గుర్తించిన ముఖ్యమైన అంశాలు- రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత, సంస్కృతి, సాంప్రదాయాలు, చరిత్ర, వేదాంత శాస్త్రం, వారసత్వ భూమి హక్కులు, స్థానిక వనరులు, అలాగే అన్ని రకాల వివక్షలు మొదలైన వారి హక్కులను రక్షించాల్సిన అవసరం ఉందని, వాటిని గౌరవిస్తూ ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆ సమావేశంలో తీర్మానించిన అంశాలను వెల్లడించిన అంతర్జాతీయ మానవహక్కుల కౌన్సిల్‌ను అనుసరిస్తూ సెప్టెంబర్ 13ను అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల దినోత్సవంగా గుర్తించడం జరిగింది. ఈ డిక్లరేషన్‌లో మొత్తం 46 ప్రకరణలు పొందుపరిచారు. ఈ 46 ప్రకరణలలో ముఖ్యమైనవి మచ్చుకు కొన్ని. అధికరణ (1): ప్రపంచ మానవ హక్కుల చట్టం ప్రకారం, ఆదివాసీలు స్వేచ్ఛగా మానవ హక్కులు, ప్రాథమిక హక్కులను కలిగి, వాటిని ఆనందంగా అనుభవించాలి.

# వెనెజువెలాపై యుద్ధ మేఘాలు

ప్రపంచ దేశాల బలహీనతలను ఆసరా చేసుకుని వాటిని పాదాక్రాంతం చేయడం, అక్కడ ఉన్న సహజ వనరులను కొల్లగొట్టడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుత అజెండాగా మారింది. గత కొన్నాళ్లుగా జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తే నియంతగా ట్రంప్ దురాక్రమణ చర్యలకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది. పనామా కాలువ, గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్ తమకు దాసోహం అయ్యేలా ట్రంప్ ఎత్తుగడలు ఫలింపచేసుకున్నారు. ఆయా దేశాల్లో ఉండే, రేర్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు), చమురు, గ్యాస్ నిక్షేపాలను కొల్లగొట్టే ప్రణాళికలను రూపొందించుకున్నారు. ఇప్పుడు తాజాగా వెనెజువెలా దేశంపై దండెత్తడానికి సమర సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కరేబియన్ సముద్రంలో భారీఎత్తున యుద్ధనౌకలు, జలాంతర్గాములు, ఫైటర్‌జెట్‌లు మోహరించి ఉన్నాయి. యుద్ధ మేఘాలు కమ్ముకొస్తున్నాయని పసిగట్టిన వెజెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో కూడా యుద్ధాన్ని ఎదుర్కోడానికి సర్వసన్నాహాలు చేస్తున్నారు.భారీ సంఖ్యలో లక్షలాది మంది పౌరులను సైన్యంలో చేర్చుకుంటున్నారు. దాదాపు 80 లక్షల మంది పౌరులను యుద్ధానికి సిద్ధం చేసినట్టు ప్రకటించారు. దాదాపు 25 వేల మంది సైనికులను కొలంబియా సరిహద్దులకు, చమురు శుద్ధి కర్మాగారాల ప్రాంతాలకు, సముద్ర తీరానికి తరలించడమే కాకుండా దేశవ్యాప్తంగా డ్రోన్లు ఎగురవేయడంపై ఆంక్షలు విధించారు. దేశంలో అమెరికా వ్యతిరేక భావనలను ముందుకు తేవడంతోపాటు పరిసర దేశాల మద్దతు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాతో పోలిస్తే వెనెజువెలా సైన్యం చాలా చిన్నది. 1,23,000 మంది సైనికులు, 8 మంది రిజర్విస్టులు, 2,20,000 మంది పౌర సైన్యం ఉంది. గతంలో మిత్రదేశంగా ఉన్న సమయంలో వెనెజువెలాకు అమెరికా నాల్గవతరం ఎఫ్16 యుద్ధ విమానాలను సరఫరా చేసింది. సుఖోయ్ 30, 1980 నాటి ఎఫ్16, ఇరాన్ డ్రోన్లు ఉన్నాయి. మొత్తం 229 యుద్ధ విమానాలున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక ఆయుధ నిల్వలు కలిగిన అమెరికా వద్ద వివిధ రకాల 13,000 విమానాలు ఉన్నాయి. చైనా, రష్యాతో సంబంధాలున్నా అవి ఎంతవరకు వెనెజువెలాను ఆదుకుంటాయో చెప్పలేం. అయితే మదురో ప్రభుత్వాన్ని కూల్చడం తమ లక్షం కాదని, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టడానికే భారీ సన్నాహాలు చేస్తున్నామని ట్రంప్ ప్రభుత్వం నమ్మించడానికి ప్రయత్నిస్తోంది. కానీ వెనెజువెలా నుంచి అమెరికాను మాదకద్రవ్యాలు ముంచెత్తుతున్నాయని ట్రంప్ చెబుతున్నారు. మాదకద్రవ్యాల ముఠాలతో వెనిజువేలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆయనను పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.430 కోట్లు) బహుమతి ఇస్తామని ప్రకటించింది కూడా.కేవలం మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకోవడానికి



యుద్ధ స్థాయిలో అమెరికా భారీ ఎత్తున యుద్ధనౌకలను, వేలాది మంది సేనలను రంగంలోకి దింపడం విస్మయం కలిగిస్తోంది. మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకుంటామన్న సాకుతో వెనెజువెలాలోని చమురు నిల్వలను కొల్లగొట్టడానికి ట్రంప్ పన్నిన పద్మవ్యూహమే ఇదంతా. స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ లెక్కల ప్రకారం 2021 నాటికి ఈ దేశంలో 48 వేల మిలియన్ టన్నుల చమురు నిల్వలు ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఇది సౌదీలో చమురు నిల్వల కంటే అత్యధికం. ప్రపంచం మొత్తం మీద చమురు నిల్వల్లో 17 శాతానికి సమానం. కానీ ప్రపంచ చమురు వ్యాపారంలో వెనెజువెలా వాటా కేవలం 0.8% మాత్రమే. అగ్రరాజ్యం అమెరికాతోపాటు కెనడా, ఐరోపా సమాఖ్య తదితర దేశాలు కలిసి 350 ఆంక్షలు విధించడమే దీనికి కారణం. అయితే అమెరికా ఎన్ని ఆంక్షలు పెట్టినా, చైనా భయపడకుండా వెనెజువెలాలో 212 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది.ఆ దేశం ఉత్పత్తి చేసే చమురులో 90 శాతం బీజింగ్ కొనుగోలు చేస్తోంది. అంతేకాదు చమురు క్షేత్రాల అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరం మరో బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకుంది. 2007 నుంచి చమురుపై రుణ ఒప్పందాలు చేసుకుని 50 బిలియన్ డాలర్లు అందించింది. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు కూడా వెనెజువెలా చమురు నిల్వలు మొత్తం కాజేయాలన్న తీరని ఆకాంక్ష వెలిబుచ్చారు. గతంలో కూడా మదురో ప్రభుత్వాన్ని కూల్చడానికి ట్రంప్ ప్రయత్నించారు. అయితే అప్పటి అమెరికా ప్రభుత్వంలోని అనేక మంత్రులు ట్రంప్ ఆలోచనలను వ్యతిరేకించారు. 1835లోనే స్వాతంత్ర్యం పొందిన వెనెజువేలా అమెరికా ఇంధన అవసరాలను మొదట్లో తీర్చ గలిగింది. 2006 నాటికే అమెరికాకు రోజుకు దాదాపు 1.4 మిలియన్ బారెల్స్ చమురు పంపేది. హ్యూగో చావెజ్ నేతృత్వంలో 1999లో సోషలిస్టు ప్రభుత్వం వెనెజువెలాలో అధికారంలోకి వచ్చిన తరువాత అమెరికాతో ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి.

# 20 ఓవర్లలో 304 టీ20లో ఇంగ్లండ్ సరికొత్త రికార్డ్


బజ్‌బాల్ గేమ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే ఇంగ్లండ్ టీ20ల్లో సరికొత్త చరిత్ర లిఖించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లిష్ ఆటగాళ్లు తమ విధ్వంసక బ్యాటింగ్‌తో జట్టు స్కోర్‌ను 300 దాటించారు. దీంతో రెండు టెస్టు జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక స్కోర్‌ను నమోదు చేశారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఓల్డ్ ట్రఫర్డ్‌లో సౌతాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో 2 వికెట్లు మాత్రమే కోల్పోయిన ఇంగ్లండ్ జట్టు 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (141 నాటౌట్, 60 బంతుల్లో 15 ఐ4, 8ఐ6), జోస్ బట్లర్ (83బీ 30 బాల్స్‌లో 8ఐ4, 7ఐ6) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ జంట తొలి వికెట్‌కు 47 బంతుల్లోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ ఔటయినప్పటికీ.. బెతెల్ (26), బ్రూక్ (41)ల అండతో జట్టు స్కోరును 300 దాటించాడు. సాల్ట్ 39 బంతుల్లోనే సెంచరీ చేయడం గమనార్హం.భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా వెంటవెటనే వికెట్లు కోల్పోయింది. తీవ్ర ఒత్తిడికి గురైన సఫారీ బ్యాట్స్‌మెన్ 17 ఓవర్లలో 158 పరుగులకే ఆలౌట్ అయ్యారు. ఆ జట్టులో కెప్టెన్ మార్క్‌రమ్ (41) టాప్



స్కోరర్‌గా నిలిచాడు. దీంతో 146 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ టీ20ల్లో భారీ తేడాతో గెలిచిన జట్టుగా ఇంగ్లండ్ రికార్డు సృష్టించింది.కాగా, టీ20ల్లో ఇది మూడో అత్యధిక స్కోరు. అంతకు ముందు 344 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా జింబాబ్వే రికార్డు నెలకొల్పింది. గతేడాది గాంబియాపై 4 వికెట్ల నష్టానికి 344 రన్స్ చేసింది.తేడాతో గెలిచిన జట్టుగా ఇంగ్లండ్ రికార్డు 2023లో మంగోలియాతో జరిగిన మ్యాచ్‌లో నేపాల్ 314/3 రన్స్ చేసి రెండో స్థానంలో నిలిచింది. ఇక భారత్ కూడా ఒకసారి 300 మార్క్‌కు దగ్గరగా వచ్చింది. 2024లో హైదరాబాద్ వేదికగా బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా 297/6 పరుగులు చేసింది.

# మెగా పబ్లిక్ ఇష్యూలకు జోష్ నిబంధనలను సరళతరం చేసిన సెబీ

స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ శుక్రవారం పలు కీలక సంస్కరణల్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే అతి భారీ సంస్థల కోసం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో) నిబంధనలను సరళతరం చేయాలని నిర్ణయించింది. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే నేతృత్వంలో జరిగిన బోర్డు సమావేశంలో పలు ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ఇవి రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వంటి బడా ఐపీవోలకు కలిసిరానున్నాయి. క్యాపిటల్ మార్కెట్స్ బలోపేతానికి, దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేయడానికి వీలుగా కొత్త మార్గదర్శకాలకూ లైన్‌క్లియరైంది.ఇదీ సంగతి..ునిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నియమాలను అందుకోవడానికున్న గడువును 10 ఏండ్లదాకా సెబీ పొడిగించింది. ఈ మేరకు బోర్డు సమావేశం అనంతరం పాండే విలేకరులకు తెలియజేశారు. ఇక కొత్త విధివిధానాలు అమలైతే రూ.50,000 కోట్లు–లక్ష కోట్ల రూపాయల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో వచ్చే కంపెనీలకు ప్రస్తుతమున్న 10 శాతం కాకుండా 8 శాతం ఈక్విటీనే అవసరం. అలాగే 25 శాతం మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను మూడేండ్లకు బదులుగా ఐదేండ్లలోపు




అందుకునే వెసులుబాటు కలగనున్నది. లక్ష కోట్ల రూపాయలకుపైగా మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న సంస్థలకు తప్పనిసరి ఆఫర్ రిక్వైర్‌మెంట్స్ 5 శాతం నుంచి 2.75 శాతానికి తగ్గించారు. రూ.5 లక్షల కోట్లకుపైగా మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉంటే 2.5 శాతం వాటా విక్రయిస్తే సరిపోతుంది. వీటికి 25 శాతం మినివ ుం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధన అమలుకు పదేండ్లదాకా గడువిచ్చారు. ఇప్పుడు 5 ఏండ్లుగానే ఉన్నది. దీంతో మొదట చిన్న ఐపీవోలతోనూ బడా సంస్థలు స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించే వీలు దొరుకుతున్నది. కాగా, ఐపీవోలో రూ.250 కోట్లకుపైగా కేటాయింపుల కోసం అనుమతి ఉన్న యాంకర్ ఇన్వెస్టర్ల సంఖ్యను పెంచాలని కూడా సెబీ ఈ సందర్భంగా నిర్ణయించింది. ఇదిలా ఉంటే ప్రతినెలా దేశంలోకి వందమంది విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు వస్తున్నట్లు సెబీ తెలిపింది.

# దాయాదుల పోరుపై అభిమానుల అనాసక్తి

దుబాయ్ స్టేడియం సగం ఖాళీ

దుబాయ్: క్రికెట్‌లో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పన్లేదు. ఇరుజట్ల మధ్య మ్యాచ్ అంటే టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతాయి. కానీ యూఏఈ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో దాయాదుల పోరును స్టేడియంలో చూడటానికి అభిమానులు ఆసక్తి చూపించడం లేదా? ఇరుజట్ల మధ్య ఆదివారం దుబాయ్ వేదికగా జరగాల్సి ఉన్న మ్యాచ్‌కు మాత్రం స్టేడియంలో దాదాపు 40 శాతం టికెట్లు అమ్ముడుపోలేదని వార్తలు వస్తున్నాయి. 25 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న దుబాయ్ స్టేడియంలో శుక్రవారం ఉదయం నాటికి సుమారు 40 శాతం టికెట్లు మిగిలున్నాయని తెలుస్తున్నది.2022 టీ20 వరల్డ్ కప్, 2023 వన్డే ప్రపంచకప్, 2023 ఆసియా కప్, 2025 చాంపియన్స్ ట్రోఫీలో ఇరుజట్లు తలపడగా ఆ మ్యాచ్‌లకు టికెట్లు నిమిషాల్లోనే అమ్ముడయ్యాయి. ఆదివారం నాటి మ్యాచ్‌లో సాధారణ టికెట్లకు ధరను 99 యూఎస్ డాలర్లు (సుమారు రూ. 8,800)గా




నిర్ణయించగా ప్రీమియం టికెట్లకు మాత్రం 4,534 డాలర్లు (భారత కరెన్సీలో రూ. 4 లక్షలు)గా నిర్దేశించారు.అమ్ముడవని టికెట్లలో సుమారు 50 శాతం ప్రీమియం టికెట్లేనని వినికిడి. ఈ మ్యాచ్ టికెట్ల అమ్మకాన్ని ఆగస్టు 29నే ప్రారంభించినా ఇప్పటికీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటం గమనార్హం. ఇదిలాఉండగా టికెట్లు అమ్ముడవటం లేదన్న వార్తలపై ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు స్పందిస్తూ.. 'అందులో నిజం లేదు. బుధవారం రాత్రి మేం ఆన్‌లైన్‌లో 3 వేల టికెట్లను ఉంచాం. అవన్నీ అమ్ముడయ్యాయి' అని పేర్కొంది.

# మార్కెట్లలో కొనసాగిన ర్యాలీ

ముంబై: అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న ఆశలతో పాటు ఇన్ఫోసిస్ ప్రకటించిన భారీ బైబ్యాక్ ఉత్తేజంతో శుక్రవారం కూడా ఈక్విటీ మార్కెట్లో ర్యాలీ కొనసాగింది. వరుసగా సెన్సెక్స్ ఐదో రోజు, నిఫ్టీ ఎనిమిదో రోజు లాభాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో 444.12 పాయింట్లు లాభంతో 81,992.85 పాయింట్లను తాకిన సెన్సెక్స్ చివరికి 355.97 పాయింట్ల లాభంతో 81,904.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 108.50 పాయింట్ల లాభంతో 25,114 వద్ద ముగిసింది. వారం మొత్తంలో సెన్సెక్స్ 1193.94 పాయింట్లు, నిఫ్టీ 373 పాయింట్లు లాభపడ్డాయి. వరుసగా 8 సెషన్లలో నిఫ్టీ 534 పాయింట్లు లాభపడింది.బంగారం, వెండి భగభగబులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల ర్యాలీ కూడా అప్రతిహతంగా కొనసాగుతోంది. ఢిల్లీ మార్కెట్లో 99.9న్ని స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.700



పెరిగి మరో జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.1,13,800 వద్ద ముగిసింది. 99.5న్న స్వచ్ఛత గల బంగారం ధర సైతం రూ.700 పెరిగి రూ.1,13,300 వద్ద స్థిరపడింది. రెండు రోజుల నష్టాలకు తెర దించిన వెండి ధర బలమైన పునరుజ్జీవం సాధించింది. కిలో వెండి రూ.4,000 పెరిగి జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.1,32,000 వద్ద స్థిరపడింది.

# అర్ష్‌దీప్‌ను అందుకే తీసుకోలేదు


ఆసియా కప్–2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ లైనప్ చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అందరూ అనుకున్నట్టుగా అర్ష్‌దీప్ ను తుది జట్టులోకి తీసుకోలేదు. కేవలం ఒకే ఒక పేసర్‌తో టీమిండియా బరిలోకి దిగింది. జస్ప్రీత్ బుమ్రాతో పాటు హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలను ఫాస్ట్ బౌలింగ్ కోసం వాడుకుంది. ఏకంగా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగి అందరికీ షాకిచ్చింది .తుది జట్టు కూర్పుపై టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ స్పందించారు. 'తుది జట్టు ఎంపిక విషయంలో ఎటువంటి ఎజెండా లేదు. జట్టుకు ఏది అవసరం అనే దానిని దృష్టిలో ఉంచుకుని తుది జట్టు ఎంపిక జరుగుతుంది. జట్టుకు ఏది మంచిదో కెప్టెన్, ప్రధాన కోచ్ నిర్ణయించుకుంటారు. జట్టులో ఉన్న 15 మంది మైదానంలోకి దిగడానికి అర్హులే. కానీ, అందరికీ చోటు దొరకదు. పిచ్ పరిస్థితి, ప్రత్యర్థి జట్టును బట్టి తుది జట్టు ఎంపిక ఉంటుంది. ఆ పిచ్ మీద స్పిన్నర్లకు మద్దతు లభిస్తుందని అనుకున్నాం. అందుకే అర్ష్‌దీప్‌ను తీసుకోలేదు' అని సితాన్షు



చెప్పారు .అలాగే, సంజూ శాంసన్ బ్యాటింగ్ ఆర్డర్ గురించి కూడా సితాన్షు స్పందించారు 'సంజు 5 లేదా 6వ స్థానంలో పెద్దగా బ్యాటింగ్ చేయలేదు. దాని అర్థం అతడు ఆయా స్థానాల్లో బ్యాటింగ్ చేయలేడని కాదు. సంజు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయగల మంచి ఆటగాడు. జట్టు అవసరాల దృష్ట్యా కెప్టెన్, ప్రధాన కోచ్ నిర్ణయం ప్రకారం ఏ నంబర్‌లోనైనా బ్యాటింగ్ చేయడానికి సంజు సిద్ధంగా ఉన్నాడు' అని సితాన్షు పేర్కొన్నారు.

# నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన

నెలకు రూ.25,000 సంపాదనతో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం అని మీరు అనుకుంటున్నారా? కానీ అది నిజం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, తెలివైన పెట్టుబడులతో ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు. దీనికి చేయాల్సిందల్లా చిన్న పొదుపుతో ప్రారంభించి, దానిని దీర్ఘకాలిక పెట్టుబడిగా మార్చడమే.బడ్జెట్ వేసుకోవడం చాలా ముఖ్యం మొదటి అడుగు మీ ఖర్చులను నియంత్రించడం. మీ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత పొదుపు చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు చూసుకోవడం అవసరం. నెలకు రూ. 25,000 జీతం వస్తే.. అందులో 20శాతం నుంచి 30శాతం అంటే రూ.5,000 నుంచి రూ.7,500 వరకు పొదుపు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోండి. మీరు ఎంత త్వరగా పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది.కాంపౌండింగ్ మ్యాజిక్ :మీరు పొదుపు చేసిన డబ్బును తెలివిగా పెట్టుబడి పెడితే.. అది కాలక్రమేణా భారీగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ అని అంటారు. ఉదాహరణకు.. మీరు ప్రతి నెలా రూ. 6,000ను ఏదైనా మంచి మ్యూచువల్ ఫండ్‌లో 12శాతం సగటు వార్షిక రాబడితో పెట్టుబడి పెడితే, కేవలం 24 ఏళ్లలోనే మీ దగ్గర కోటి రూపాయలకు పైగా డబ్బు జమవుతుంది. మీరు చేసే చిన్న చిన్న పొదుపులే




పెద్ద సంపదగా మారడానికి కాంపౌండింగ్ సహాయపడుతుంది.సరైన పెట్టుబడులు ఎంచుకోండి:క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవడానికి మంచి మార్గాలు. మీకు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఈక్విటీ మరియు డెట్ ఫండ్స్ కలయికతో కూడిన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం చాలా అవసరం.అప్పులకు దూరంగా ఉండండి:అధిక వడ్డీ ఉండే అప్పులు, పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మీ సంపాదనను హరిస్తాయి. వాటికి దూరంగా ఉండటం మంచిది. అలాగే కనీసం 6-12 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం కూడా ముఖ్యం. ఇది ఆర్థిక కష్టాల సమయంలో మీ పెట్టుబడులను వెనక్కి తీసుకోకుండా కాపాడుతుంది. సంపదను నిర్మించడం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ. మార్కెట్ ఒడిదుడుకులను పట్టించు, క్రమశిక్షణతో మీ పెట్టుబడులను కొనసాగిస్తే మీరు తప్పకుండా మీ లక్ష్యాన్ని చేరుకోగలరు. నెలకు రూ.25,000 జీతంతో కూడా మీరు కోటీశ్వరులు కాగలరని గుర్తుంచుకోండి.

# సెమీస్‌కు సాత్విక్ జోడీ

క్వార్టర్స్‌లో ఆయుష్ ఔట్

హాంకాంగ్: ఇటీవలే ముగిసిన బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కాంస్యంతో మెరిసిన భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి తమ జైత్రయాత్రను కొనసాగిస్తున్నారు. హాంకాంగ్ వేదికగా జరుగుతున్న హాంకాంగ్ సూపర్ 500 టోర్నమెంట్‌లో ఈ ద్వయం సెమీస్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో సాత్విక్–చిరాగ్ జోడీ.. 21–14, 20–22, 21–16తో మలేషియాకు చెందిన అరిఫ్ జునైది–రాయ్ కింగ్‌ను మట్టికరిపించింది.64 నిమిషాల పాటు సాగిన పోరులో 8వ సీడ్ భారత ద్వయం తొలి గేమ్‌ను నెమ్మదిగానే ఆరంభించింది. స్కోరు 12–12తో సమంగా ఉండగా భారత షట్లర్లు జోరు పెంచి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లోనూ హోరాహోరీగా తలపడ్డా మలేషియామ్యాచ్‌ను మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. నిర్ణయాత్మక



గేమ్‌లో భారత జోడీ జోరు ముందు అరిఫ్–రాయ్ నిలువలేకపో యారు. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21–16, 17–21, 21–13తోఆయుష్ శెట్టిపై గెలిచి సెమీస్ చేరాడు.

# మరి బంగారం ధర తగ్గుతుందా

భారత్‌లో బంగారం ధరలు ఇటీవల ఆల్ టైమ్ రికార్డ్‌కు చేరుకున్నాయి. పండుగలు, వివాహాల సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ, ధర విపరీతంగా పెరిగినా డిమాండ్ మాత్రం స్థిరంగానే ఉంటుందని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. బంగారం ధర ఇంతలా పెరిగేందుకు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, సాంప్రదాయ కొనుగోళ్ల విధానాలే కారణం అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ దర్శన్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక ధోరణులు ధరల పెరుగుదలకు మద్దతు ఇస్తున్నాయి అని అన్నారు. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ అక్ష కాంబోజ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, బలమైన పెట్టుబడిదారుల కోరిక, ద్రవ్య విధానం సడలింపు అంచనాల కారణంగా



బంగారం ఇటీవల ఆల్ టైమ్ గరిష్టాలను తాకిందని అన్నారు. అయితే ఇప్పట్లో ధరలు తగ్గడం కష్టం, కాబట్టి ధర తగ్గుదల కోసం వేచి ఉండటం కంటే కొనుగోలు వ్యూహం సురక్షితం అని అన్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ప్రస్తుతం ఔన్సుకు సాచ్స్ ఔన్సుకు 5,000 డారల్లు, స్విస్ ఆసియా 2032 నాటికి ఔన్సుకు డాలర్లుగా అంచనా వేస్తున్నాయి. క్యాపిటల్ లీగ్ భాగస్వామి రాజుల్ కొఠారి బంగారం ధరల పెరుగుదల కొనసాగే అవకాశం ఉందని అన్నారు.భౌగోళిక రాజకీయ లేదా ద్రవ్యోల్బణ ఆందోళనలు తీవ్రమైతే ఔన్సుకు 3,700%–%3,800 డాలర్లకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే స్వల్పకాలిక సాంకేతిక నిపుణులు మాత్రం భిన్నంగా చెబుతున్నారు. 2–5 శాతం ధర తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. ధరలను తాత్కాలికంగా ఔన్సుకు 3,500%–%3,600 పరిధిలోకి వస్తాయని అన్నారు. రిటైల్ పెట్టుబడిదారుల కోసం కొనుగోలు వ్యూహం నిపుణులు రికార్డు గరిష్ట స్థాయిలలో ఒకేసారి కొనుగోళ్లు చేయడం కంటే అస్థిరమైన కొనుగోలు వ్యూహాన్ని సిఫార్సు చేస్తున్నారు.


మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
Saturday,september,13,2025
ఆదివారం,
సెప్టెంబర్ 14, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# మంచు ఫ్యామిలీ విబేధాలకి చెక్ పడ్డట్టేనా




కొద్ది రోజుల క్రితం మంచు ఫ్యామిలీ హీరోలు మంచు మనోజ్, మంచు విష్ణుల మధ్య రాజుకున్న వివాదం రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంత చర్చనీయాంశం అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మోహన్ బాబు, మంచు విష్ణులు మనోజ్‌పై దారుణమైన కామెంట్స్ చేయగా, మరోవైపు మనోజ్ వారిపై కేసు కూడా పెట్టాడు. కొన్ని రోజుల పాటు చెలరేగిన ఈ వివాదం ఇప్పుడు కాస్త శాంతించినట్టు అనిపిస్తుంది. కన్నప్ప సినిమా రిలీజ్ సమయంలో మనోజ్ సినిమాని చూడడమే కాక ప్రశంసలు కురిపించాడు. ఇక మనోజ్ నటించిన మిరాయ్ సినిమా మంచి విజయం సాధించాలని ట్వీట్ చేశాడు విష్ణు. ఇక తాజాగా తన తల్లితో మిరాయ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు మనోజ్. ఇవన్నీ చూస్తుంటే మళ్లీ అంతా ఒక్కటయ్యారనే ఫీలింగ్ అభిమానులలో కలుగుతుంది.తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రలలో రూపొందిన మిరాయ్ సెప్టెంబర్ 12న విడుదలై పెద్ద విజయం సాధించింది. అయితే మూవీ రిలీజ్‌కి ముందు తన తమ్ముడు మంచు మనోజ్ నటించిన మిరాయ్ సినిమా హిట్ కావాలని శుభాకాంక్షలు తెలిపారు అతడి అన్నయ్య మంచు విష్ణు. “మిరాయ్ చిత్రానికి ఆల్ ది బెస్ట్. ఈ టీమ్‌కు దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను” అంటూ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్‌లో మంచు మనోజ్‌ను ప్రత్యేకంగా ట్యాగ్ చేయనప్పటికీ, తమ్ముడు నటించిన సినిమా విడుదల సందర్భంగా విషెస్ చెప్పడం మంచు ఫ్యామిలీ అభిమానులను ఆకట్టుకుంది. అయితే ఈ పోస్ట్‌కి మంచు మనోజ్ స్పందిస్తూ.. థాంక్యూ సో మచ్ అన్నా అంటూ రిప్లయ్ ఇచ్చాడు.ఇక కొన్నాళ్లుగా మంచు ఫ్యామిలీకి మంచు మనోజ్ దూరంగా ఉండగా, ఇప్పుడు ఆయన నటించిన మిరాయ్ సక్సెస్ సెలబ్రేషన్స్ లో మోహన్ బాబు సతీమణి, మనోజ్ తల్లి హాజరు కావడం అందరి దృష్టిని ఆకర్షించింది. మనోజ్ సెలబ్రేషన్స్‌కి సంబంధించిన వీడియో షేర్ చేయగా, ఇందులో మనోజ్ తన తల్లి పాదాలకి నమస్కరిస్తూ ఎమోషనల్ అయ్యాడు. ఈ విజయం చూసి తన తల్లి చాలా ఎమోషనల్ అయిందని, అందరి కన్నా చాలా గర్వంగా ఫీలైందని మనోజ్ పేర్కొన్నాడు. తనను సపోర్ట్ చేస్తున్న అభిమానులందరికి మనోజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రెండో పెళ్లికి రెడీ అయిన టాలీవుడ్ భామ







తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు ఎస్తేర్ నోరోన్హా. కన్నడ సినిమాలతో తెరంగేట్రం చేసిన ఈ ముద్దుగుమ్మ, ‘వేయి అబ్బాద్ధాలు’ సినిమా ద్వారా తెలుగు ఇండస్ట్రీలోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. పూరీ జగన్నాథ్ తమ్ముడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన ఈ చిత్రం ఎస్తేర్‌కు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఆ తర్వాత ‘భీమవరం బుల్లోడు’ లో నాని సరసన నటించిన ఎస్తేర్ క్రేజ్ మరింత పెరిగింది. ఇక ‘గరం’, ‘జయ జానికి నాయక’, ‘చాంగురే బంగారు రాజా’, ‘69 సంస్కార్ కాలనీ’, ‘డేవిల్ బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్’ వంటి చిత్రాల్లో నటించి, గ్లామర్‌తో పాటు తన అభినయంతోను మెప్పించింది.అయితే ఎస్తేర్ సినిమాలతోనే కాకుండా వ్యక్తిగత జీవితం విషయంలో కూడా వార్తల్లో నిలిచింది. ప్రముఖ సింగర్ నోయెల్ సేన్‌తో ప్రేమలో పడ్డ ఎస్తేర్, 2019లో అతన్ని వివాహం చేసుకుంది. కొన్ని నెలల్లోనే విడాకులు తీసుకుంది. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో మరింత గ్లామరస్ పాత్రలు చేసి సందడి చేసింది. ముఖ్యంగా ‘రెక్కి’ సినిమాలో ఆమె శృంగార సన్నివేశాల ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇటీవలే నటిగా కాకుండా దర్శకురాలు, నిర్మాతగానూ మారిన ఎస్తేర్ బిజీ బిజీగా ఉంది. అయితే తాజాగా తన సోషల్ మీడియా ద్వారా తన అభిమానులకి షాక్ ఇచ్చింది. త్వరలో సర్‌ప్రైజ్ రానుందని కామెంట్ పెట్టే సరికి అందరు ఆమె రెండో పెళ్లి చేసుకోబోతుందా అంటూ ఆలోచనలు చేస్తున్నారు.క్రైస్తవ మహిళలు వివాహ సమయంలో ధరించే వైట్ కలర్ గౌను ధరించి పడవలో వెళుతూ చేపలతో ఆడుకుంటున్న పిక్ షేర్ చేస్తూ.. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అద్భుతాలు, అవకాశాలు ఇచ్చిన దేవునికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ పుట్టిన రోజు నాడు నాపై ప్రేమ కురిపిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ సందర్భంగా త్వరలో మీకు ఓ గుడ్ న్యూస్ చెబుతాను. దాని కోసం వేచి ఉండండి అని రాసుకొచ్చింది. అయితే పెళ్లి సమయంలో క్రిస్టియన్స్ ధరించే డ్రెస్ ధరించి కమింగ్ సూన్ అని ఎస్తేర్ పోస్ట్ పెట్టడంతో అందరు ఆమె రెండో పెళ్లి గురించి చెబుతుందేమోనని ఆలోచిస్తున్నారు

# క్లైమాక్సే సినిమాను లేపింది చిన్న సినిమా అనుకున్నారు



ప్రస్తుతం కంటెంట్ ఉన్న సినిమాలు దుమ్మురేపుతున్నాయి. చిన్న సినిమాలు, పెద్ద సినిమాలు తేడా లేకుండా కంటెంట్ ఉన్న సినిమాలు సంచలన విజయాన్ని సాధిస్తున్నాయి. భారీ బడ్జెట్ సినిమాలు విడుదలై వెయ్యికోట్లకు పైగా వసూల్ చేస్తున్నాయి. అలాగే చిన్న సినిమాలు (తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు). కథ మంచిగా ఉంటే చాలు ఇతర బాషల సినిమాలు కూడా భారీ విజయాన్ని అందుకుంటున్నాయి. ఇప్పటికే చాలా చిన్న సినిమాలు భారీ విజయాన్ని అందుకున్నాయి. అలాంటి వాటిలో ఈ సినిమా ఒకటి. సినిమా మొత్తం ఒక ఎత్తు అయితే క్లైమాక్స్ ఒకెత్తు. సినిమా మొత్తాన్ని క్లైమాక్స్ మార్చేసింది. చిన్న బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ఏకంగా రూ. 400కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇంతకూ ఆ సినిమా ఎదో తెలుసా.?సడన్‌గా చూసి త్రీడి బొమ్మ అనుకునేరు..! ఈ సీరియల్ బ్యూటీ అందం ముందు ఎవరైనా దిగదుడుపే ఖపై ఫొటోలో కనిపిస్తున్న సినిమా ఎదో కాదో.. కన్నడ భాషలో విడుదలై అక్కడ భారీ విజయాన్ని అందుకొని ఇతర భాషల్లో విడుదలై ఘనవిజయాన్ని అందుకుంది. ఆ సినిమా ఎదో కాదు రిషబ్ శెట్టి నటించిన కాంతార. కన్నడ భాషలో తెరకెక్కిన కాంతార సినిమా అక్కడ భారీ విజయాన్ని అందుకుంది. కర్ణాటకలోని ఒక మారుమూల గ్రామంలో జరిగిన కథతో ఈ సినిమాను తెరకెక్కించారు. అలాగే ఈ సినిమాలో అత్యాశకు పోయిన మనిషికి, ప్రకృతికి మధ్య జరిగే సంఘర్షణ చూపించారు.అనుకున్నదొక్కటీ అయ్యిందొక్కటి..! ఎలిమినేషన్‌లో ఊహించని ట్విస్ట్.. మొదటి వారం బయటకు వచ్చేది ఆమె..ఆ ప్రాంత సంప్రదాయం.. మనిషి దురాశను చూపిస్తుంది. స్థానిక జానపద కథలు, ఆచారాలు, కర్ణాటకలోని దక్షిణ కన్నడలోని ప్రసిద్ధ సంప్రదాయం భూత కోలను ఎంతో అందంగా వెండితెరపైకి తీసుకు వచ్చారు. ఇక ఈ సినిమాలో రిషబ్ శెట్టి నటన సినిమాకే హైలైట్. ముఖ్యంగా క్లైమాక్స్ లో అద్భుతంగా నటించాడు రిషబ్ శెట్టి. కేవలం రూ. 16కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఏకంగా రూ. 400కోట్లకు పైగా వసూల్ చేసింది. సినిమాలో హీరోయిన్‌గా నటించింది. అలాగే ఈ సినిమా నటించిన ప్రతిఒక్కరు తమ పాత్రల్లో అద్భుతంగా నటించి మెప్పించారు..


# లిటిల్ హార్ట్స్ సినిమాతో కుర్రాళ్ల హృదయాలు దోచుకున్న చిన్నది.



ఎలాంటి అంచనాలు లేకుండా థియేటర్లలో విడుదలై సూపర్ హిట్ అయిన సినిమా లిటిల్ హార్ట్స్. ఈ చిన్న చిత్రం ఊహించని సక్సెస్ అందుకుంది. తొలిరోజే బ్రేక్ ఈవెన్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో మౌళి, శివాని నాగారం ప్రధాన పాత్రలు పోషించారు.ఈ సినిమాలో కాత్యాయని పాత్రలో కథానాయికగా కనిపించిన శివాని నాగారం ఎవరా అని తెగ సెర్చ్ చేస్తున్నారు. నటిగానే కాకుండా సింగర్ కమ్ కూచిపూడి డ్యాన్సర్ కూడా. 1988లో హైదరాబాద్ లో జన్మించిన ఈ అమ్మడు చిన్నతనం నుంచే కూచిపూడి నేర్చుకుంది.


ఈ సినిమాలో కాత్యాయని పాత్రలో కథానాయికగా కనిపించిన శివాని నాగారం ఎవరా అని తెగ సెర్చ్ చేస్తున్నారు. నటిగానే కాకుండా సింగర్ కమ్ కూచిపూడి డ్యాన్సర్ కూడా. 1988లో హైదరాబాద్ లో జన్మించిన ఈ అమ్మడు చిన్నతనం నుంచే కూచిపూడి నేర్చుకుంది.విల్లా మేరీ కాలేజీలో కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసింది. అంతర్గత అనే షార్ట్ ఫిల్మ్ తో నటిగా మారింది. 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్ చేసింది. ఇన్ స్టాలో చూసి అంబాజీపేట మ్యారేజీ బ్యాండు చిత్రంలో ఛాన్స్ వచ్చిందని తెలిపింది. విల్లా మేరీ కాలేజీలో కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసింది. అంతర్గత అనే షార్ట్ ఫిల్మ్ తో నటిగా మారింది. 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్ చేసింది. ఇన్ స్టాలో చూసి అంబాజీపేట మ్యారేజీ బ్యాండు చిత్రంలో ఛాన్స్ వచ్చిందని తెలిపింది. ఖాళీ సమయంలో పిల్లలకు మ్యూజిక్, డ్యాన్స్ నేర్పిస్తూ ఉంటుంది. తన తమ్ముడితోకలిసి సాంగ్స్ పాడుతూ ఆ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది. తొలి సినిమా కంటే ముందు జాతిరత్నాలు లో న్యూస్ ప్రెజెంటర్ గా చిన్న పాత్రలో నటించింది. ఖాళీ సమయంలో పిల్లలకు మ్యూజిక్, డ్యాన్స్ నేర్పిస్తూ ఉంటుంది. తన తమ్ముడితో కలిసి సాంగ్స్ పాడుతూ ఆ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది. తొలి సినిమా కంటే ముందు జాతిరత్నాలు లో న్యూస్ ప్రెజెంటర్ గా చిన్న పాత్రలో నటించిందిలిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయనిగా కుర్రాళ్ల మనసు కొల్లగొట్టేస్తుంది. ప్రస్తుతం సుహాస్ హీరోగా హే భగవాన్ సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ఫోటోస్ సోషల్ మీడియా లో తెగ వైరలవుతున్నాయి. లిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయనిగా కుర్రాళ్ల మనసు కొల్లగొట్టేస్తుంది. ప్రస్తుతం సుహాస్ హీరోగా హే భగవాన్ సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.

# తేజ సజ్జా మిరాయ్ సినిమా రివ్యూ



హను-మ్యాన్’ తో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత తేజ సజ్జాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దాంతో అతని తదుపరి చిత్రం ‘మిరాయి’ పై సహజంగానే ఆసక్తి నెలకొంది. ఊహించని విధంగా పలుమార్లు వాయిదా పడిన తేజ సజ్జాన్ ఇండియా మూవీ ‘మిరాయ్’ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ఎలా ఉందో చూద్దాంఈ కథ అశోకుడి కళింగ యుద్ధానంతరం మొదలవుతుంది. ఆ యుద్ధంలో తాను పొందింది విజయమో పరాజయమో తేల్చుకోలేక అశోకుడు వేదనా భరితుడవుతాడు. ఆ సమయంలో తన జ్ఞానాన్ని, దివ్యశక్తులను తొమ్మిది గ్రంథాలలో నిక్షిప్తం చేసి వాటిని కాపాడాల్సిందిగా ఎనిమిదిమంది యోధులకు అందిస్తాడు. తొమ్మిదో గ్రంధాన్ని మాత్రం ఓ ఆశ్రమానికి అందచేస్తాడు. ఆ గ్రంధాలను హస్తగతం చేసుకుని ప్రపంచాన్ని దాసోహం చేసుకోవాలని ఆ తర్వాత ఎందరో రాజులు ప్రయత్నించి విఫలమౌతారు. ఇక ప్రస్తుతానికి వస్తే ఆ విశేష గ్రంధాలలో ఎనిమిది పుస్తకాలను బ్లాక్ స్వార్డ్ అనే మహావీర్ లామా (మంచు మనోజ్) తన తాంత్రిక శక్తులతో స్వాధీనం చేసుకుంటాడు. తొమ్మిదవ పుస్తకాన్ని కైవసం చేసుకునే ప్రయత్నంలో విఫలమౌతాడు. ఆ పుస్తకాన్ని అంబిక (శ్రియా) పరిరక్షిస్తూ ఉంటుంది. తన బిడ్డ వేద ప్రజాపతి (తేజ సజ్జా) ద్వారా మహావీర్ లామాను అడ్డుకోవచ్చని గ్రహించిన ఆమె, పుట్టిన పసిగుడ్డును కాశీలో భగవంతుని చెంతకు చేర్చుతుంది. దాంతో ఒంటరిగా పెరిగి పెద్దవాడైన వేద ప్రజాపతి తల్లి సూచనలతో ఎలా మహావీర్ లామాను ఎదుర్కొన్నాడు? అతనికి మార్గనిర్దేశనం చేసిన విభ (రితికా నాయక్) తో అతని పరిచయం ఎటువైపు దారితీసింది? ఈ మొత్తం వ్యవహారంలో ‘మిరాయ్’ పాత్ర ఏమిటీ? వేద కు భగవాన్ శ్రీరాముని ఆశీస్సులు ఎలా లభించాయి? దాని ఫలితం ఏమిటనేది మిగతా కథ.త్రేతాయుగం నాటి రాముడి ఆయుధం ‘మిరాయ్’. దాన్ని పొందగలిగితే విజయం తథ్యం! మిరాయ్ ను అందుకోవడానికి వేద ఎలాంటి సాహసాలు చేశాడు? తన మీద తనకే నమ్మకం లేని అతను... ప్రజల కోసం, బ్లాక్ స్వార్డ్ తాంత్రిక శక్తుల నుండి వారిని కాపాడటం కోసం ప్రాణాలకు తెగించి ఎలా పోరాటం చేశాడనేది ఆసక్తికరంగా తెరకెక్కించాడు కార్తీక్ ఘట్టమనేని. హిమాలయాలలో జన్మించి, కాశీ, కోల్ కతా లో పెరిగి... హైదరాబాద్ లో జీవితాన్ని సాగించే వేద ను వెతుక్కుంటూ విభ (రితికా నాయక్) రావడం, అతని మనసును లక్ష్యం దిశగా మరల్చడం కూడా ఇంట్రస్టింగ్ గానే ఉంది. మిరాయ్ కోసం సాగించే అన్వేషణతో ప్రథమార్థం సాగితే, బ్లాక్ స్వార్డ్ కు చరమగీతం పాడటంతో ద్వితీయార్థం హనుమంతుడి సాయంతో ఓ సాధారణ యువకుడు విలన్ పని పట్టినట్టుగానే ఇందులోనూ క్లయిమాక్స్ లో శ్రీరాముని సాయం అతనికి లభించిందన్నట్టుగా చూపించారు. నేపథ్య గీతం, సంగీతంతో క్లయిమాక్స్ ను మరో స్థాయికి తీసుకెళ్ళే ప్రయత్నం సంగీత దర్శకుడు గౌరహరి చేశాడు. సినిమా ఆసాంతం చందమామ కథను వెండితెరపై చూస్తున్నట్టు అనిపిస్తుంది. జటాయువు సోదరుడు సంపాతితో చేసే పోరాటం, రాముడు ధ్యానం చేసిన స్థలంలో జరిగే ఫైటింగ్, క్లైమాక్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉంటాయి. ఇక ప్రతినాయకుడు మంచు మనోజ్ పాత్ర నేపథ్యం, అతను అలా తయారు కావడానికి చూపించే కారణాలు ఇంకా బాగా చూపించి ఉంటే బాగుండేది. కథను.. వి.ఎఫ్.ఎక్స్, సినిమాటోగ్రఫీ, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఎలివేట్ చేసే ప్రయత్నం సక్సెస్ అయిందనే చెప్పాలి.నటీనటుల విషయానికి వస్తే.. తేజ సజ్జా తన పాత్ర వరకూ బాగా చేశాడు, ఈజ్ తో నటించాడు. అతని ముందు సినిమా ‘హను-మ్యాన్’లోని పాత్రతో పోల్చినా ఏమాత్రం తగ్గదనిపిస్తుంది. అయితే ఎంతో పాపులర్ అయిన ‘వైబ్ ఉంది బేబీ... వైబ్ ఉందిలే’ పాట లేకపోవడం నిరాశ కలుగుతుంది. నటి శ్రియా శరణ్ పుట్టినరోజు మర్నాడే రావడం ఓ రకంగా ఆమెకు ఇది బర్త్ డే గిఫ్ట్ అనుకోవచ్చు. జయరామ్ పాత్రను సీరియస్ గా మొదలు పెట్టి కామెడీగా ఎండ్ చేశారు. అలానే జగపతి బాబు పాత్ర ఇంకా బాగా చూపించాల్సింది. ఇతర ప్రధాన పాత్రలను కిశోర్ తిరుమల, వెంకటేశ్ మహా, గెటప్ శ్రీను తదితరులు పోషించారు. ఈ సినిమాపై మంచు మనోజ్ ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. దానికి తగ్గట్టే కొన్ని సన్నివేశాలలో హీరో కంటే మంచు మనోజ్ పాత్రకే ఎక్కువ ఎలివేషన్స్ లభించింది. మనోజ్ కూడా బాగా కష్టపడ్డాడు. ఇక సీక్వెల్ తీయవచ్చనే ఆలోచనతో రానా తో తదుపరి భాగానికి లీడ్ ఇవ్వడం విశేషంసాంకేతిక నిపుణుల విషయానికి వస్తే... బేసికల్ గా సినిమాటోగ్రాఫర్ అయిన కార్తీక్ ఘట్టమనేని తానే సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. దానికి నూటికి నూరుశాతం న్యాయం చేశాడు. ఈ సినిమాకు పెద్ద ఎస్సెట్ గౌర హరి సంగీతం, వీఎఫ్ఎక్స్ అని చెప్పాలి. మణిబాబు కరణం సంభాషణలు, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్షన్ అన్నీ కూడా సినిమాను ఎలివేట్ చేసే విధంగానే ఉన్నాయి. నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ కూడా ఏ విషయంలోనూ రాజీ పడకుండా నిర్మించారు. దాని ఫలితం తెర మీద కనిపిస్తోంది.రేటింగ్ : 3.25/5

# కెప్టెన్‌గా సంజన డ్యూటీ ఎక్కగానే హౌస్‌మేట్స్‌కు చుక్కలు చూపిస్తుందిగా



బిగ్ బాస్ సీజన్ 9లో ఐదో రోజు కూడా రచ్చ గట్టిగానే జరిగింది. ఈ వారం నామినేషన్స్‌లో ఉన్నది శ్రష్టి వర్మ, ఫ్లోరా షైనీ, రీతూ చౌదరి, సంజనా గల్రానీ, తనూజా గౌడ, సుమన్ శెట్టి, రాము రాథోడ్, డీమన్ పవన్, ఇమ్మానుయేల్. వీరిలో ఒకరు హౌస్ నుంచి మొదటి వారం బయటకు వెళ్లనున్నారు బిగ్‌బాస్ సీజన్-9 ఫస్ట్ కెప్టెన్‌గా సంజన నిలిచింది. అఫీషియల్‌గా హౌస్‌కి తొలి కెప్టెన్ అయిపోయింది. నిజం చెప్పాలంటే హౌస్ లో ఉన్న సెలబ్రెటీలు, సామాన్యులు మొత్తం సంజనకు రివర్స్ అయ్యారు. కానీ ఓనర్స్, టెనెంట్స్ ఇద్దరూ కొట్టుకొని చివరకు సంజనను కెప్టెన్ చేశారు. అందరూ సంజన కెప్టెన్ అవ్వకూడదు అని కోరుకున్నారు. కానీ సీజన్ 9లో తొలి కెప్టెన్ గా సంజన నిలిచింది.ఇక కెప్టెన్ అయిన సంజన డ్యూటీ మొదలు పెట్టింది. ఫ్లోరా ను వెళ్లి లగేజ్ తీసుకురా అని ఆర్డర్ వేసింది. కానీ ఫ్లోరా తీసుకురాను అని ముఖం మీదే ఫ్లోరా చెప్పేసింది. దాంతో సంజన కెప్టెన్ చెప్పింది వినాలి వినకపోతే పర్యవసానాలు నువ్వు ఫేస్ చేయాల్సి ఉంటుంది అని చెప్పింది సంజన. ఆతర్వాత హౌస్ మొత్తం స్కిట్ చేయాలి, నాకు వంట చేసి పెట్టండి అని ఆర్డర్ వేసింది సంజన. దాంతో కామనర్లు సంజనకి వచ్చిన లగ్జరీ ఐటెమ్స్‌ని లేపేశారు.సంజన కెప్టెన్ అవ్వడంతో బిగ్‌బాస్ అభినందనలు తెలిపాడు. సంజన కెప్టెన్ అవ్వడంతో ఒక వారం రోజులు టెంపరరీ ఓనర్ గా ప్రమోట్ చేశాడు బిగ్ బాస్. కెప్టెన్ అయినా సంజన ఐటమ్స్ ను కామనర్స్ లేపేశారు. కెప్టెన్ కోసం బిగ్‌బాస్ పంపించిన లగ్జరీ ఐటెమ్స్ నుంచి చాక్లెట్లు, చిప్స్ ప్యాకెట్లు కొట్టేశారు కామనర్లు ప్రియ, శ్రీజ. నన్ను ఇంప్రెస్ చేసిన వాళ్లకి థంమ్స్ అప్ ఇస్తా అంటూ సంజన ఆఫర్ ఇచ్చింది. ఒక థంమ్స్ అప్ కొట్టుకొని బయటికొచ్చేశాడు హరీష్. హౌస్‌లో అందరూ కలిసి ఒక స్కిట్ చేయండి నవ్వుకోవాలి అంటూ సంజన అంది. ఆ స్కిట్ లో తనను మెప్పించిన వారికి ఒక్కొక్కరికీ ఒక్కో థంమ్స్ అప్ ఇస్తున్నట్లు సంజన అనౌన్స్ చేసింది. స్కిట్ అయిన తర్వాత నా దగ్గర కొట్టేసిన థంమ్స్ అప్ ఇచ్చేయండి. ఎవరు చెప్తే అప్పుడు ఇవి ఇస్తాను అంటూ ట్విస్ట్ ఇచ్చింది. దాంతో అందరూ షాక్ అయ్యారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla,
Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567